1

నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక

నల్లగొండ

శుక్రవారం ఫిబ్రవరి 21, 2025 www.navatelangana.com

కరెంట్ కోతలు.. షురూ



- తక్కువ లోడ్ పేరుతో గంటలకొద్దీ విద్యుత్ నిలిపి వేత
- పెద్దవూరలో రోజుకు నాలుగు గంటల కరెంటు కోతలతో ఉక్కిరి బిక్కిరి
- కోతల్లేవని చెపుతున్న ప్రభుత్వం
- కోత విధిస్తున్న ట్రాన్స్ కో అధికారులు

నవతెలంగాణ -పెద్దవూర

సాగర్ నియోజకవర్గంలో విద్యుత్ అప్రకటిత కోతలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. వేసవికి ముందే ఈ పరిస్థితి ఉంటే మార్చి, ఏప్రిల్, మే, జూన్‌లో కరెంటు కోతలు ఏ విధంగా ఉంటాయోనని ఆందోళన చెందుతున్నారు. సప్లయికి మించి విద్యుత్ వినియోగం పెరుగడంతో ఎన్‌పీడీసీఎల్ అధికారులు అప్రకటిత కోతలను విధిస్తున్నారు. కోతలు లేవని ప్రభుత్వం చెబుతున్న నేపథ్యంలో మరమ్మతుల పేరిట మండలకేంద్రంతోపాటు నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని రంగాలకు ఇస్తున్న కరెంటు సరఫరాలో ఏదో ఒక సాకుతో కోతలు విధిస్తున్నారు.ఫిబ్రవరి మాసం లోనే ఎండలు దంచి కొడుతున్నాయి. ఉక్కపోత, చెమటలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే ముందు ముందు ఎలాగుంటుందో నని ప్రజల్లో చర్చ జరుగుతుంది.

రోజుకో సాకుతో సరఫరా నిలిపివేత..

వ్యవసాయ, పరిశ్రమలు, గృహాలు, కమర్షియల్ సర్వీసులకు కరెంట్ సరఫరా గత వారం ఉదయం 07 నుంచి సాయంత్రం 07 గంటల వరకు పెద్దవూర మండల లో అన్ని ఫీడర్ల కు నిలిపివేశారు.సబ్‌స్టేషన్ల మరమ్మతులు,కొత్త ట్రాన్స్ ఫార్మార్లు, చెట్ల కొమ్మల తొలగింపు,స్తంభాల ఏర్పాటు, లూజ్ వైర్ల మరమ్మతులు అంటూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారని సంబంధిత అధికారులు చెబుతున్నా అవేమి కారణాలు కావని రైతులు చెబుతున్నారు.మండలం లో గట్టిగా గాలి వీచినా, ఇతర ఏవైనా రిపేర్లు వచ్చినా కోతలు అదనంగా ఉంటాయి.పెద్దవూర మండలం హాలియా,నాగార్జున మున్సిపాలిటీలో, రోజు గంటలకొద్దీ విద్యుత్ అంతరాయం కలుగుతుంది.రూరల్ పరిధిలో మరమ్మతుల పేరుతో వివిధ ప్రాంతాల్లో రిపేర్లు చేస్తున్నట్లు ప్రకటించి, నిత్యం కరెంట్ కోత విధిస్తున్నారు. నిత్యం ఏదో ఒక కారణంతో గంటల తరబడి కరెంట్ సరఫరాలో కోత విధించడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చిన్న ఫీడర్ అయినా, పెద్ద ఫీడర్ అయినా గంటల పాటు అన్ని సర్వీసులకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నారు. ప్రతి రోజు 03 నుంచి 04 గంటలకంటే ఎక్కువ కరెంటు కోతలు విధిస్తున్నారు.ఉదయం సాయంత్రం,రాత్రి ఎప్పుడు పడితే అప్పుడు కరెంటు కోతలు విధిస్తున్నారు.ఇప్పటికైనా కోతలు లేకుండా నాణ్యమైన కరెంటు సరఫరా చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



ఇసుక అక్రమ రవాణా పై నిఘా

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఇసుక అక్రమ రవాణాను అరికట్టడంలో భాగంగా నిఘాను, తనిఖీలను తీవ్రతరం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు ఇసుక అక్రమ రవాణాను అరికట్టే విషయమై గురువారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్‌తో కలిసి తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మైనింగ్ ,ఇరిగేషన్ ,పోలీస్ అధికారులతో ఉదయాదిత్య భవన్లో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ద్వారా ఆయా ఇసుక రీచ్ లలో అనుమతించిన వాహనాలు, అనుమతించిన వారికి మాత్రమే ఇసుకను తీసుకువెళ్లే అధికారం ఉందని, అలా కాకుండా ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇసుక రీచ్ ల వద్ద నైట్ విజన్ కెమెరాలతో పాటు, హైరెజల్యూషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. కొత్తగా గుర్తించిన ఇసుక రీచ్ లను ఎంపీడీవోలు, తహసిల్దారులు సంయుక్తంగా సందర్శించి వారంలోగా పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో 24 రీచ్ లలో ఇసుకను తీసేందుకు అనుమతి ఇవ్వడం జరిగిందని, వాటిని బలోపేతం చేస్తామని తెలిపారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు నాలుగు నెలల క్రితమే జాయింట్ టీం లను ఏర్పాటు చేశామని, ఈ టీములన్నీ మరోసారి గుర్తించిన ఇసుక రీచులన్నింటిని సందర్శించాలని సూచించారు. దేవరకొండ ఏసీపీ మౌనిక మాట్లాడుతూ ఇసుకను అక్రమంగా తీసుకు వెళ్లే వారికి అలా తీసుకువెళ్లకుండా కౌన్సిలింగ్ చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్ మాట్లాడుతూ అందరి సహకారంతో ఇప్పటివరకు ఇసుక అక్రమ రవాణాను సమర్ధవంతంగా అరికట్టగలిగామని ,ఇకపై కూడా సంయుక్త బృందాలు సమన్వయంతో పని చేయాలని కోరారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా మైన్స్ శాఖ సహాయ సంచాలకులు జాకబ్, గృహ నిర్మాణ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్ కుమార్ తదితరులు మాట్లాడారు. డిఎస్పీలు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

తాగునీటికి సమస్యలు రాకుండా చర్యలు

గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం జిల్లాలో తాగునీటికి సమస్యలు రాకుండా చూసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎంపీడీవోలు, తహసిల్దారులను ఆదేశించారు. గురువారం ఆమె ఉదయాదిత్య భవన్లో తహసీల్దారులు, ఎంపీడీవోలతో వేసవి కార్యాచరణ ప్రణాళిక పై సమీక్ష నిర్వహించారు. ఎక్కడైనా తాగునీటి పైపులు, నల్లాలు తదితర అత్యవసర మరమ్మతులు ఉన్నట్లయితే గ్రామపంచాయతీ నిధుల నుండి చేయించాలని ఆదేశించారు. పట్టణాలు, గ్రామాలలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా రూపొందించే వేసవి కార్యాచరణ ప్రణాళికలో స్పష్టమైన రోడ్ మ్యాప్ తయారు చేయాలని, ఎక్కడ సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, రానున్న 150 రోజులకు ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవి తాగునీటి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తికి ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం తాగనీటిని ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,తదితరులు పాల్గొన్నారు.

జువాలజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా లైఫ్ మెంబర్‌గా డాక్టర్ మోదాల మల్లేష్

నవతెలంగాణ-నకిరేకల్



మండలం లోని పాలెం గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, పరిశోధకుడు డాక్టర్ మోదాల మల్లేష్ జువాలజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా లైఫ్ మెంబర్‌గా ఎంపికయ్యారు. జంతుశాస్త్ర పరిశోధనలలో ఆయన చేసిన గణనీయమైన కృషికి గుర్తింపుగా ఈ గౌరవం లభించింది. డా. మల్లేష్ పత్తి పంటలపై కీటకాల వైవిధ్యం పై పరిశోధన చేసినందుకు కాకతీయ విశ్వవిద్యాలయం నుండి పీహెచ్‌డీ పట్టా పొందారు. అంతేకాక మొక్కజొన్న, మినప పంటలలోని కీటకాలపై కూడా విస్తృతంగా పరిశోధనలు చేశారు. ఆయన పరిశోధన ఫలితాలు అనేక జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతి గల జర్నల్‌లలో ప్రచురించబడి శాస్త్రీయ వర్గాల్లో విశేష గుర్తింపు పొందాయి.పరిశోధనల ద్వారా వ్యవసాయంలో సుస్థిరత, పంటల పరిరక్షణకు దోహదం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగే డా. మల్లేష్ సాధన ఈ గుర్తింపుకు దారితీసింది. ప్రస్తుతం ఆయన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్) నల్లగొండలో జంతుశాస్త్రం అధ్యాపకుడిగా సేవలు అందిస్తున్నారు. డాక్టర్ మల్లేష్‌ను సొసైటీ లైఫ్ మెంబర్‌గా ఎంపిక చేయడం పట్ల విద్యా, పరిశోధనా వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

నవతెలంగాణ-నకిరేకల్



మహిళలు ఆర్థికంగా ఎదగాలని లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వై. మోహన్ రెడ్డి, ఇంటర్నేషనల్ డైరెక్టర్స్ బాబురావు ఘట్టమనేని, గోలి అమరేందర్ రెడ్డి కోరారు. గురువారం మండలంలోని తాటికల్ శివారులోని వృద్ధాశ్రమంలో లయన్స్ క్లబ్, నవ్య క్లబ్ ఆధ్వర్యంలో మహిళల కోసం ఏర్పాటుచేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణను మహిళలు సద్వినిగం చేసుకోవాలని కోరారు. రెండు నెలలు ఈ శిక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ ఎన్. రామ్మోహన్రావు, కార్యదర్శి వై. యాదగిరి రెడ్డి, కోశాధికారి కందాల లక్ష్మీనారాయణ రెడ్డి, చాప్టర్ ప్రెసిడెంట్ కె పాపిరెడ్డి, బి రామ్ రెడ్డి పోతుల రాములు, బి కృష్ణమూర్తి, సూర్య కుమార్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి ప్రకాష్ రావు, కార్యదర్శి సూర్యచంద్రరావు, ప్రతినిధులు ఎర్ర శంభు లింగారెడ్డి, నవ్య క్లబ్ అధ్యక్షులు ఎస్ రమాదేవి, కార్యదర్శి డి పద్మజ, కోశాధికారి వై. రఘునమ్మ శిక్షకురాలు యామిని పాల్గొన్నారు.

కాంగ్రెస్ రాష్ట్ర మహిళా కార్యదర్శిగా షేక్ జాను

నవ తెలంగాణ- మిర్యాలగూడ రూరల్

తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా మిర్యాలగూడకు చెందిన షేక్ జాను నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు చేతుల మీదుగా జాను నియామక పత్రం అందుకున్నారు.

గుంత పూడ్చివేత

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పట్టణ కేంద్రంలోని 12వ వార్డులో గత రెండు నెలల క్రితం సాగర్ వాటర్ పైపు పగలడంతో దాని రిపేర్ నిమిత్తం గుంత తీసి నిర్లక్ష్యంతో వదిలివేయడంతో బుధవారం నవ తెలంగాణ లో రెండు నెలలైనా పూడ్చని గుంత తాగునీటికి ఇబ్బందులు కథనానికి "శీర్షికన అధికారులు స్పందించారు. గ్రామపంచాయతీ సిబ్బంది పైపును సరిచేసి నీటి గుంతను పూడ్చారు. మంచినీటి సమస్యను పరిష్కరించినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





ఎన్ఎస్ఆర్ ఆశయాలను సాధించాలి

- వర్ధంతి సభలో జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల శ్రీనివాస్ రెడ్డి (ఎన్ఎస్ఆర్) ఆశయాలను సాధించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. గురువారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఎన్ఎస్ఆర్ 6 వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి జూలకంటి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ ఎన్ఎస్ఆర్ అంటే ఒక వ్యక్తి కాదని ఆయన ఒక శక్తి అని కొనియాడారు. నిత్యం పీడిత ప్రజల కోసం పనిచేశారని, సంపన్న వర్గంలో పుట్టి పేద ప్రజల కోసం ఉద్యమాలు చేసారని గుర్తు చేశారు. ఆయన చేసిన త్యాగాలు, ఉద్యమాలు మరవలేదని, ఆయన చూపిన మార్గంలో ఉద్యమాలు చేసి ప్రజలను చైతన్య వంతులను చేయాలన్నారు. దేశానికి కమ్యూనిస్టులు అవసరమని, ప్రతి ఒక్కరికి కూడు, గూడు, ఉపాధి, విద్య, వైద్యం ఉచితంగా అందిచాలన్నారు. పాలకుల విధానాలతో ప్రజలు విసిగిపోయినారని త్వరలోనే తిరుగుబాటు వచ్చి ప్రజా పోరాటాలు జరుగుతాయన్నారు. ఎన్ఎస్ఆర్ ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలు పని చేయాలని, ప్రజా సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రవి నాయక్, పోలేబొయిన వరలక్ష్మి, వినోద్ నాయక్, సీనియర్ నాయకురాలు గాదె పద్మ, టూ టౌన్ కార్యదర్శి భవాండ్ల పాండు, నంద్యాల కృపాకర్ రెడ్డి, సీఐటీయూ నాయకులు తిరుపతి రామ్మూర్తి, కోటిరెడ్డి, ఊర్మిల, అరుణ, గోవర్ధన, లక్ష్మీ నారాయణ, రాంచంద్రు, మట్టా రెడ్డి పాల్గొన్నారు.

వరలక్ష్మికి నివాళులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండలంలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం రామ్ రెడ్డి అత్త ,మాజీ సర్పంచ్ బద్దం వరలక్ష్మి గురువారం మృతిచెందింది. ఆమె భౌతికకాయాన్ని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. నివాళు లర్పించిన వారిలో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

బడ్జెట్‌లో.. ఎంజీయూకు వెయ్యి కోట్లు నిధులు కేటాయించాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు
- నూతన విద్యావిధానం రాష్ట్రంలో అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలి
- రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్

నవతెలంగాణ-క్లాక్‌టవర్





వచ్చే రాష్ట్ర బడ్జెట్‌లో జిల్లాలో మహాత్మాగాంధీ యునివర్సిటీ కి రూ.1000 కోట్లు నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా 45వ మహాసభలు జిల్లా కేంద్రంలోని ఎఫ్‌సీఐ కమ్యూనిటి హల్ సీతారాం ఏచూరినగర్‌లో రెండో రోజు గురువారం కొనసాగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు గత ప్రభుత్వం ఉన్నత విద్య పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విసిలను నియమించారు కానీయునిర్సిటీ లకు కావాల్సిన అన్ని నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. యునివర్సిటీ కావాల్సిన నిధులు లేక కోర్సులు ఎత్తివేసేస్తున్నారని ఆదోళన వేక్తం చేశారు. యునిర్సిటికి రూ.1000కోట్లు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి డి. కిరణ్ మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలు ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్నదన్నారు. పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం కోసం, మెస్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు కోసం, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో ఫీజులు నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహించామన్నారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీలు, గురుకులాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ మరియు ప్రభుత్వ హైస్కూల్లో ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసామన్నారు. ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే మెస్, కాస్మోటిక్స్ చార్జీలు పెరిగాయన్నారు. దేశ సమైక్యత, సమగ్రతలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులను బోర్డు,ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు పదవ తరగతి టాలెంట్ టెస్ట్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోడల్ ఎంసెట్ పరీక్షలు అత్యున్నత ప్రమాణాలతో మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నామనీ, విద్యార్థులలో దేశభక్తి భావాలు పెంపొందించడానికి జాతీయ నాయకుల జయంతులు, వర్ధంతులు, సమాజం పట్ల అవగాహన కల్పించేందుకు పలు అంశాలపై సెమినార్లు, చర్చాగోష్ఠులు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు తెలిపారు త్యాగాల గడ్డపై 45వ జిల్లా మహాసభలు చారిత్రాత్మ భవిష్యత్తులో జిల్లా విద్యారంగ అభివృద్ధికి అనేక అంశాలపై సమగ్రంగా చర్చించి పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. మహాసభల జయప్రదంకై విద్యారంగ శ్రేయోభిలాషులు, మేధావులు, ఉపాధ్యాయులు, అభ్యుదయవాదులు, విద్యార్థులు తమ విలువైన సూచనలు, సలహాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం మాజి జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ రాష్ట్ర ఆఫీస్ బేరర్ శ్రీకాంత్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ నల్లగొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మారుపాక కిరణ్, ఎంఏ సైఫ్, జిల్లా ఆఫీస్ బేరర్స్ కుర్ర సైదా నాయక్, బుడిగ వేంకటేష్, కొరె రమేష్, ముస్కు రవీందర్ , సిరి, స్పందన, జగన్, జగదీష్ , నవదీప్,సాయి వీరన్న , సంపత్ యశస్వి, ,న్యూమన్ ,ఇద్ది రాములు ,రాకేష్ రిత్విక్ తదితరులు పాల్గొన్నారు.



ముగిసిన రాష్ట్రస్థాయి ఎడ్ల పందాలు



నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

మండలంలోని కృష్ణపట్టే నాయకుని తండాలో ముత్యాలమ్మ జాతర సందర్భంగా గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న తెలుగు రాష్ట్రలస్థాయి ఎడ్ల పందాలు గురువారం ముగిసాయి. ఈ పందాలలో నల్గొండ, సూర్యాపేట, పల్నాడు, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి 08 జతల ఎడ్లు పాల్గొన్నాయి.హెూరా హోరీగా జరిగిన ఎడ్ల పందాలలో నల్గొండ జిల్లా హుజూర్ నగర్ కు చెందిన జక్కల సహస్ర యాదవ్ ఎడ్లు ప్రథమ బహుమతి 30,000 వేలు,రెండవ బహుమతి ప్రకాశం జిల్లా మర్రి వేముల గ్రామానికి చెందిన సిద్ధి మల్లేశ్వర్ ఎడ్లు 25,000 వేలు, మూడవ బహుమతి పల్నాడుజిల్లా రెంటచింతల గ్రామానికి చెందిన సూర్య అశ్విత్ ఈశ్వర్ ప్రణయ్ 20,000 లు, నాలుగవ బహుమతి నల్గొండ జిల్లా గుర్రం పూడ్ మండల కేంద్రానికి చెందిన ఐతరాజు సత్యనారాయణ 10,000 లు, ఐదవ బహుమతి నల్గొండ జిల్లా అనుముల మండలం సూరేపల్లి గ్రామానికి చెందిన సంకురీ అనంత రాములు 5000 లు విజేతలుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యువజన కాంగ్రెస్ నాయకులు మేరావత్ మునినాయక్, మెరావత్ బిచ్యాలు ,ప్రభుదాస్,బాల, బానుచందర్,బాను నాగేందర్, హరి, రమేష్, నరసింహ, రమేష్, బాలు, రంగాప్రభ, కుర్రలాలు,దాతలు ప్రయిజ్ మని అంద జేశారు.

'సే నో టు డ్రగ్స్' క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సే నో డ్రగ్స్ అనే ప్రచారంతో కూడిన క్యాలెండర్‌ను గురువారం నల్గొండ పట్టణంలోని గొల్లగూడలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, మాజీ జిల్లా కార్యదర్శి చిన్నపాక లక్ష్మి నారయణతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీవైఎఫ్ఐ గా గంజాయి డ్రగ్స్ నిర్మూలన కోసం యువతని చైతన్యం చేయడం కోసం ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ గంజాయి డ్రగ్స్ మహమ్మారని నిర్మూలించడానికి ప్రభుత్వంతో పాటు డీవైఎఫ్ఐ గా కృషి చేయడం జరుగుతుందన్నారు దానిలో భాగంగానే సే నో టు డ్రగ్స్ అన్ని క్యాలెండర్లు రూపొందించడం జరిగిందన్నారు డివైఎఫ్ఐ గా అందరికి విద్య ఉపాధి కల్పించాలని పోరాటాలు నిర్వహిస్తూనే గంజాయి, డ్రగ్స్ అరికట్టి యువత ను చైతన్యం చేయడానికి ప్రయత్నం చేస్తుంది అన్నారు.డ్రగ్స్, గంజాయి వల్ల మహిళ లపై అత్యాచారాలు దాడులు జరుగుతున్నాయి అన్నారు.మారుమూల గ్రామంలోకి కూడా విస్తరించిన ఈ మహమ్మారి ని తరిమడానికి అందరు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి కండె యాదగిరి, నాయకులు షరీఫ్, రవి, ప్రణీత్,శివ, సుకుమార్, కార్తీక్, మహేష్, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.



విరబూసిన మామిడి పూత

నవతెలంగాణ-నాగర్జునసాగర్



ఎంతగా అణగదొక్కితే అంతగా కదం తొక్కి ముందు అడుగు వేస్తుందనేది ఈ ఫొటో చూస్తే అర్థమవుతుంది. నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ హిల్ కాలనీలో ఒక ఇంట్లో ఇంటి యజమాని కొన్ని కారణాల వల్ల తన మామిడి చెట్టును కొద్ది మేరకు నరికి వేశారు. అయితే నరికి వేసిన చోటు నుండి నరికి వేసిన కొమ్మకు కాయాల్సిన కాయలన్నీ నేనే కాస్తాను అన్నట్లుగా మామిడి పూత విరగ పూసింది. ఆకులు లేవు... కొమ్మలు లేవు... కొమ్మను నరికేసిన చోటు నుండే గుత్తులు గుత్తులుగా మామిడి పూత పూసి పిందెలు వేసింది. ఈ దృశ్యం చూసి స్థానికులు ఔరా! అనుకుంటున్నారు.

ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -మునుగోడు



మండలంలోని కొంపెల్లి గ్రామానికి చెందిన బోయపర్తి లచ్చయ్య కుమార్తె ప్రశాంతి వివాహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్ కు గురువారం హైదరాబాదులోని తమ నివాసంలో ఆహ్వానం పత్రికను అందజేశారు. ఆడబిడ్డ పెండ్లి పదివేల ఆర్థిక సహాయాన్ని అందించి ఆ కుటుంబానికి అండగా నిలిచారు . ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో మండలంలోని ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోయపర్తి లింగయ్య , బోయపర్తి గణేష్ జాల జగన్, ఒగ్గు సైదులు ,బోయపర్తి సంజీవ, రామలింగయ్య, గిరి, సాయికుమార్ , శంకర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట

ఇథనాల్ కంపెనీ... మాకొద్దు..



- ఇథనాల్ ఫ్యాక్టరీకి గ్రామాల వ్యతిరేకత
- పర్యావరణ పరిరక్షణ కోసం రైతుల గళం
- ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా పరిశ్రమ ఏర్పాటు
- ఉద్యమ బాటపట్టిన వామపక్షాలు, అఖిలపక్షం

సూర్యాపేట జిల్లా మోతె మండలం రావి పహాడ్ గ్రామ కేంద్రంగా బయో ఫ్యూయల్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ చేపడుతున్న ఇథనాల్ తయారీ కంపెనీ నిర్మాణం ప్రజలు, రైతుల్లో కలకలం రేపుతోంది. పరిశ్రమ నిర్మాణం వల్ల పర్యావరణానికి, భూగర్భ జలాలకి తీరని నష్టం వాటిల్లుతుందన్న భయంతో గ్రామాలు ఏకమై గత కొన్ని నెలలు గా నిరసనలు కొనసాగిస్తున్నాయి. 'మాకు పరిశ్రమ వద్దు, భూమి, నీటి భద్రత కావాలి' అంటూ రైతులు ఆందోళన చేస్తున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రయత్నిస్తుండటం ప్రజల్లో అసంతృప్తిని కలిగిస్తోంది. పరిశ్రమ చుట్టుపక్కల ఉన్న 30 గ్రామాల ప్రజలు ఈ వ్యతిరేకతకు అండగా నిలవగా, వామపక్షాలు, అఖిలపక్షాలు కూడా ఉద్యమానికి మద్దతుగా ముందుకు వచ్చాయి. 'ఇథనాల్ ఫ్యాక్టరీతో భూములు బంజర అవుతాయని, భూగర్భ జలాలు కాలుష్యం చెంది మన జీవనాధారాలు నాశనం అవుతాయని దీన్ని వెంటనే రద్దు చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మట్టిపల్లి సైదులు 50 రోజులు పాదయాత్ర నిర్వహించారు.

నవ తెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట జిల్లా మోతె మండలం రావి పహాడ్ గ్రామ కేంద్రంగా బయో ఫ్యూయల్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ చేపడుతున్న ఇథనాల్ తయారీ కంపెనీ నిర్మాణంను ప్రజల అభిప్రాయం సేకరణ లేకుండానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతితో ప్రారంభించారు. 2019లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పారిశ్రామికవేత్తలు విత్తనాల కంపెనీ ప్రారంభిస్తామని రావిపహాడ్‌కు చెందిన రైతుల నుంచి సర్వే నెంబర్లు 128, 130, 132లలో 22 ఎకరాల పైగా వ్యవసాయ భూములను కొనుగోలు చేశారు. అనంతరం పారిశ్రామికవేత్త 15 ఎకరాల చుట్టూ 10 అడుగుల మేర ప్రహరీ నిర్మించి అందులో బోర్లను వేసిన తర్వాత అక్కడ విత్తనాల కంపెనీకి బదులు ఎస్ఎమ్‌కే బయోఫ్యూయల్ ఇథనాల్ కంపెనీ ప్రారంభించడానికి ప్రభుత్వం నుంచి అనుమతులు తెచ్చుకొని 2022లో 172 కోట్ల పెట్టుబడితో 34 ఎకరాల విస్తీర్ణంలో పనులు ప్రారంభించారు. రెండేండ్లుగా నలభై శాతం పనులు పూర్తి చేశారు. మూడు మండలాల పరిధిలోని 30 గ్రామాలకు చెందిన వేలాది ప్రజలు ఇతర జీవరాశుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.ఈ కంపెనీ పరిధిలో ప్రధానంగా రావి పహాడ్తో పాటు కోటపహాడ్, తుమ్మల పెన్ పహాడ్, శెట్టి గూడెం, కొత్త గూడెం, అస్లావత్ తండా, ధరావత్ తండా, గుండ్ల కుంట తండా, అప్పన్న గూడెం, సర్వారం, బుర్కచర్ల, గోల్ తండా, కూడలి, మేకలపాటి తండా, సిరికొండ, కాశిగూడెం, హుస్సేనాబాద్ తదితర గ్రామాల వేలాది ప్రజల పై తీవ్రం ప్రభావం పడుతుంది. బీజేపీ మోడీ ప్రభుత్వం 2021 లో తీసుకు వచ్చిన 'ఇథనాల్ 20"విధానంలో భాగంగా తెలంగాణా రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో 30 ఇథనాల్ కంపెనీలు ఏర్పాటుకు గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్ ప్రభుత్వం అనుమతివ్వగా ప్రస్తుతం రేవంత్ ప్రభుత్వం దూకుడుగా అమలు జరుపుతుంది. ఇటీవల ప్రజా ఆందోళనల వల్ల రద్దు చేయబడిన దిలావర్ పూర్ ఇథనాల్ కంపెనీ ఇందులో భాగమే.

రూ.200 కోట్లతో కంపెనీ నిర్మాణం

ఈ ఇథనాల్ కంపెనీ నిర్మాణం సుమారు రూ.200కోట్లతో చేపడుతున్న భారీ పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వం నుంచి 70శాతం సబ్సిడీ వస్తున్నట్లు నిర్వాహకులు తెలుపుతున్నారు. ఇథనాల్ రావాలంటే రోజూ లక్షల లీటర్ల నీరు అవసరమవుతుంది. ఈ నీటిని రావిపహాడ్‌కు సుమారు 10 కిలో మీటర్ల పరిధిలో ఉన్న పాలేరు రిజర్వాయర్ నుంచి పైపుల ద్వారా తరలించేందుకు సిద్ధం చేస్తున్నారు. రైతులకు పంటలు సాగుచేసుకునేందుకు ఉపయోగించాల్సిన నీరు ఇథనాల్ ఫ్యాక్టరీకి ఏవిధంగా అందిస్తారని ఆయా గ్రామాల రైతులు ప్రశ్నిస్తున్నారు. 10 కిలోమీటర్ల నుంచి వస్తున్న పైపులను వేయకుండా ఎక్కడికక్కడే అడ్డుకుంటామని సర్వారం, కూడలి, రావిపహాడ్ గ్రామాల రైతులు చెబుతున్నారు.

కంపెనీ నిర్మాణం చేపడితే ఆందోళనలు తప్పవు

రావిపహాడ్ రెవెన్యూ పరిధిలో కంపెనీ నిర్మాణంకోసం అనుమతులు పొందారు తప్ప పక్క గ్రామాల నుంచి ఏవిధమైన ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టలేదు. మోతె మండలం సర్వారం, రామునితండ, అప్పన్నగూడెం, కూడలి, ఆత్మకూర్(ఎస్) మండలం శెట్టిగూడెం, కొత్తగూడెం గ్రామాలకు చెందిన రైతుల భూములు ఈ ఇథనాల్ కంపెనీకి ఆనుకుని ఉన్నాయి. వారికి విత్తనాల కంపెనీ అని చెప్పడంతో ఆందోళన చేపట్టలేదు. ఇథనాల్ కంపెనీ నిర్మాణం అని తెలిశాక గ్రామాల ప్రజలు, రైతులు అఖిలపక్షాల ఆధ్వర్యంలో వారితో కలిసి ధర్నాలు, నిరసనలు, కంపెనీ గేట్లను ధ్వంసం చేసి ఆందోళనలు చేపడుతున్నారు.



రావిపహాడ్ రెవెన్యూ భూములు తక్కువగా ఉండడంతోనే రావిపహాడ్ పంచాయితీ పాలకవర్గం అనుమతులు ఇచ్చిందని ఈ గ్రామల రైతులు ఆరోపిస్తున్నారు.

ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వెంటనే ఆపివేయాలని సీపీఐ(ఎం)మహా పాదయాత్ర

కంపెనీకి ఇచ్చిన అనుమతులన్నింటినీ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మహా పాదయాత్ర నిర్వహించారు. జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రారంభించిన పాదయాత్రలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు 50 రోజుల పాటు నిర్వహించారు. చుట్టుపక్కన ఉన్న అనేక గ్రామాలలో నివాసం ఉంటున్న ప్రజల ఆరోగ్యం పై ఇథనాల్ కంపెనీ కాలుష్యం తీవ్ర ప్రభావం చూపుతుందని పాదయాత్ర ద్వారా ప్రజల్లో చైతన్యం తెచ్చారు.

వ్యవసాయ భూములు బీడులుగా మారుతాయి



ఇథనాల్ పరిశ్రమ ప్రహరీలకు ఆనుకొని ఉన్న మా భూముల వద్దకు వెళ్లాలంటే భయమేస్తుంది. పెద్ద, పెద్ద ట్యాంకులను ఏర్పాటుచేస్తుండడంతో భవిష్యత్‌లో భూములు పంటలు పండకపోగా కాలుష్యంతో ప్రాణాలు పోతాయని ఇప్పటికే ఆందోళన చెందుతున్నాం. కంపెనీకి ఆనుకుని మా భూములున్నా, మా అభిప్రాయం తీసుకోకుండా వారి ఇష్టం వచ్చినట్లు నిర్మాణాలు చేపడుతున్నారు. ఇథనాల్ పరిశ్రమ నిర్మాణం మొదలైనప్పటి నుంచి భూములను ఎవరూ కొనుగోలు చేయడం లేదు.భూములు బీడులుగా మారుతాయి.

- రైతు కాకి నారాయణ రెడ్డి, రావి పహాడ్

ఇథనాల్ కంపెనీ అనుమతులు వెంటనే రద్దు చేయాలి



రావి పహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న ఎస్ఎంకె ఇథనాల్ కంపెనీ ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలి. కంపెనీపనులు పూర్తి అయితే చుట్టుపక్కన గ్రామాలతో పాటు ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండల పరిధిలోని అనేక గిరిజన తండాలు, అనేక గ్రామాలలో నివాసం ఉంటున్న ప్రజల ఆరోగ్యం పై ఇథనాల్ కంపెనీ కాలుష్యం తీవ్ర ప్రభావం చూపుతుంది. దీని మూలంగా భవిష్యత్తులో చుట్టూ 20 కిలోమీటర్ల మేర మనుషులు బతికే పరిస్థితి ఉండదు. పంటలు పూర్తిగా నాశనమవుతాయి. బంగారం పండే పంట భూములు బీడు భూములుగా మారే పెను ప్రమాదం ఉంది. ఈ విషయమై తక్షణమే స్థానిక ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లు జోక్యం చేసుకొని అనుమతులు రద్దు చేయాలి. కంపెనీ అనుమతులు రద్దు అయ్యేంతవరకు పోరాటాన్ని ఉధృతంచేస్తాం.

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

ఇసుక రీచ్‌ను పరిశీలించిన కలెక్టర్ ,ఎస్పీ



నవతెలంగాణ- అర్వపల్లి

మండలంలోని జాజిరెడ్డిగూడెం, తుంగగూడెం ఇసుక రీచ్‌లను గురువారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్‌లు పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న టీఎస్ఎండీసీ రవాణాను పరిశీలించారు. వారిని పూర్తి వివరాలను, ప్రస్తుతం జరుగుతున్న విధి విధానాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇసుక రీచ్ ల వద్ద ఎటువంటి అక్రమాలను జరగకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఉదయం సాయంత్రం వేళలో మాత్రమే ప్రభుత్వం సూచించిన కాలంలో వాహనాలను అనుమతించాలన్నారు. వాహనాలను వచ్చే ముందు వారు బుకింగ్ చేసుకున్న రిసిప్టు ఉండాలని, మండల తహసీల్దార్ ఎస్ ఐ ల కార్యాలయంలో సీసీటీవీ పర్యవేక్షణ ఇసుక వివరాలు ఆన్లైన్లో ఉండాలన్నారు. తప్పకుండా వారంలో ఒకసారి తహసిల్దార్ పర్యవేక్షణ చేయాలన్నారు. ఇసుక రీచ్ ల వాహనాలకు సరైన దారి ఉండాలన్నారు. వాహనాలు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా నడపాలని సూచించారు. వారి వెంట ఏజీ మైనింగ్ విజయరామరాజు, టీఎస్ఎండిసి పిఓ శ్రీరాములు, ఆర్డిఓ వేణుమాధవ్ రావు ,తహసిల్దార్ జై శ్రీనివాసులు, సిఐ రఘువీర్ రెడ్డి ,ఎంపీ ఓ గోపి ,ఆర్ ఐ వెంకట్ రెడ్డి ,సీనియర్ అసిస్టెంట్ జలంధర్ , ఎస్సై బాలకృష్ణ ,పలు శాఖల అధికారులు ఉన్నారు.

చివరి గ్రామాల వరకూ నీరందించేందుకు కృషి

- డీఈ హరికృష్ణ
- కాల్వలో కంపచెట్లు ,రాళ్లను తొలగింపు
- నవతెలంగాణ కథనానికి స్పందన



నవతెలంగాణ -నూతనకల్

మండల పరిధిలోని చివరి గ్రామాల వరకు ఎస్సారెస్పీ జలాలను అందించడం కోసం కృషి చేస్తున్నట్లు నీటిపారుదల శాఖ డి ఈ హరికృష్ణ తెలిపారు. నవ తెలంగాణ వరస కథనాలు 'ఎస్సారెస్పీ కాలువల పై పర్యవేక్షణ కరువు', 'చివరికి గోదావరి జలాలు అందేనా', 'వరి చేతికి అందేనా' వంటి అనేక వరస కథనాలకు అధికారులు స్పందించారు. గురువారం డీఈ హరికృష్ణ మండల పరిధిలోని ఎస్సారెస్పీ కాలువలు అడ్డుగా ఉన్న కంప చెట్లను, రాళ్లను సిబ్బంది తోపాటు రైతుల సహకారంతో తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన వారబందీ లో భాగంగా ఈ వారం గోదావరి జలాలను అన్ని గ్రామాల లోని చెరువులకు, కుంటలకు నీరు చేరే విధంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు కాలువలపై అక్రమంగా మోటార్ల ద్వారా నీటిని తరలించవద్దని, కాలువలకు గండ్లు పెట్టవద్దని హెచ్చరించారు. రైతులు సమన్వయంతో ఒకరికొకరు సహకరించుకొని అన్ని గ్రామాల్లోని చెరువుల కుంటలు నింపుకోవడం కోసం ప్రయత్నించాలని సూచించారు. నీటి పారుదలలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

పేదలకిస్తే ఉచితాలు...పెద్దలకిస్తే రాయితీలా

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

ఉచితాలతో సోమరితనం పెరుగుతుందని అత్యున్నత న్యాయస్థానంలో న్యాయమూర్తి వ్యాఖ్యానించడం సరికాదని, పేదలకు ఇస్తే ఉచితాలు.. పెద్దలకు ఇస్తే రాయితీలా అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు.గురువారం స్థానిక ఎంవీఎన్ భవనంలో జరిగిన జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా ప్రజల సంపదను దోచుకుంటున్న పెద్దలకు ఇస్తున్న రాయితీల పట్ల మాట్లాడని కోర్టులు పేదల కోసం ఉచితాలు ఇస్తే సరికాదని మాట్లాడటం దుర్మార్గమన్నారు. ఎరువులు, పురుగుమందుల మీద ఇచ్చే సబ్సిడీలు రైతులకు పెట్టుబడి భారం తగ్గిస్తాయని పేర్కొన్నారు.విద్యుత్తు, మంచినీరు, రేషన్ సరుకుల మీద ఇచ్చే సబ్సిడీలు, మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం పేద కుటుంబాల మీద భారం తగ్గిస్తాయని తెలిపారు.వృద్ధులకు, మహిళలకు, వికలాంగులకు ఇచ్చే పింఛన్లు వారి రోజువారీ ఆదాయానికి తోడవుతూ ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందన్నారు.కేంద్ర బడ్జెట్‌కు ముందురోజు ప్రవేశపెట్టిన ఆర్థికసర్వే రిపోర్టు, ప్రజల కొనుగోలు శక్తి పడిపోయినందువల్ల సరుకుల అమ్మకాలు తగ్గాయని పేర్కొన్నారు.ఉపాధి అవకాశాలు పడిపోయాయని, ధరలు పెరిగాయని, ఆహార సరుకుల ధరలు మరింత పెరిగాయని తేల్చిందన్నారు. గత ఐదేండ్లుగా నెలసరి వేతన జీవులకు, స్వయం ఉపాధి కార్మికులకు నిజవేతనాలు పడిపోయాయని ఆర్థిక సర్వే రిపోర్టు స్పష్టం చేసిందిన్నారు. ఈ పరిస్థితుల్లో పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం వెచ్చించే ప్రతి రూపాయి ప్రజల కొనుగోలు శక్తి పెంచదానికి, ధరల పెరుగుదలతో ప్రస్తుతం పేదల ఆదాయం తిండికే సరిపోతున్నదన్నారు. ఇందుకు భిన్నంగా రాయితీల పేరుతో పాల కులు బడాబాబులకు లక్షల కోట్ల రూపాయలు కట్టబెడుతున్నారని ఫలితంగా వారి ఆస్తులు పెంచుకుంటున్నారే తప్ప పెట్టుబడులు పెట్టి ఉపాధి అవకాశాలు కల్పించేవైపు వారి దృష్టి లేదన్నారు. గతంలో మోడీ ప్రభుత్వం పది శాతం కార్పొరేట్ పన్ను తగ్గించడం ద్వారా ప్రభుత్వం వదులుకున్న ఆదాయం ఏటా రూ.ఒక లక్షా నలభైఐదు వేల కోట్లు అని ఇది పెట్టుబడుల్లోకి రాలేదని, బడాబాబులు ఆస్తులు పెంచుకున్నారని విమర్శించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో పేదలకు ప్రాముఖ్యత ఇవ్వలేదన్నారు .రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది , కొలిశెట్టి యాదగిరిరావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, నాగారపు పాండు,కోట గోపి, మట్టిపల్లి సైదులు,చెరుకు ఏకలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఒకరితో ప్రేమ.. మరొకరితో పెండ్లికి సిద్ధమైన కానిస్టేబుల్



- ప్రియుడి ఇంటి ఎదుట మౌన పోరాటం

నవతెలంగాణ-నాగారం

మూడేండ్ల నుంచి తనను ప్రేమించి, తాను లేకుంటే జీవించలేనని ఎన్నెన్నో మాయమాటలు చెప్పి.. ప్రేమ ముగ్గులోకి దించి చివరకు కాదు పొమ్మని... మరో అమ్మాయితో పెళ్లికి సిద్ధమయ్యాడు. ఇది తెలిసిన ప్రేమించిన యువతి గురువారం ప్రియుడి ఇంటి ఎదుట మౌన పోరానికి దిగింది. యువతి, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన మల్లెపాక నాగరాజు హైదరాబాద్ అంబర్ పేట లో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన సుంకరి తిరుమలను ప్రేమిస్తున్నానని చెప్పి వెంటపడ్డాడు. నువ్వు లేకుంటే బతకలేని చెప్పి ప్రేమించినట్లు చెప్పాడు. దీంతో వారిద్దరూ ప్రేమించుకున్నారు. తిరుమల పలుమార్లు నాగరాజుతో పెళ్లి చేసుకుందాం అని అడిగింది. దానికి నాగరాజు ఇప్పుడెందుకు తొందర నీకు నేను ఉద్యోగం ఇప్పిస్తా కొన్ని డబ్బులు ఖర్చయితాయి అని చెప్పి డబ్బులు తీసుకున్నాడు. ఉద్యోగం ఇప్పించకపోగా కొన్ని రోజులు ఆగమని తిరుమలను మభ్యపెడుతూ వచ్చాడు. తీరా నాగరాజు మరో యువతితో పెండ్లికి సిద్ధమయ్యాడు. విషయం తెలుసుకున్న తిరుమల నాగరాజు ఇంటికి చేరుకుంది. ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో గ్రామస్తుల సహకారంతో ఇంటి ఎదుట మౌన పోరాటం చేస్తోంది. తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

సహకార సంఘాల పదవీకాలం పొడిగిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ- తిరుమలగిరి



జిల్లా సహకార కేంద్ర బ్యాంకు , ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పాలకవర్గాల కాలపరిమితిని ప్రభుత్వం పొడిగించింది. మరో ఆరు నెలల పాటు ప్రస్తుతం ఉన్న పాలకవర్గాలే కొనసాగేలా నిర్ణయం తీసుకుంది. 2020 ఫిబ్రవరి 15న సహకార సంఘాల ఎన్నికలు జరిగి పాలకవర్గాలు ఏర్పాటయ్యాయి. పాలకవర్గాల గడువు ఈ నెల 15వ తేదీతో ముగియడంతో ప్రభుత్వం పాలకవర్గాల గడువును మరో ఆరు నెలలు పొడిగిస్తూ జీవో 74 జారీ చేశారు.తెలంగాణలోని 904 సహకార సంఘాల కాల పరిమితిని 6 నెలల పాటు పెంచుతున్నట్లు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో దీనికి కారణం అయినటువంటి జిల్లా చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి కి జిల్లా చైర్మన్ ల అందరి తరఫున పిఎసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

చేనేత వస్త్రపరిశ్రమ స్టాండింగ్ కౌన్సిల్‌గా కృష్ణానాయక్



నవతెలంగాణ-మఠంపల్లి

తెలంగాణ రాష్ట్ర చేనేత వస్త్ర పరిశ్రమ సంస్థ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్‌గా మండలానికి చెందిన హైకోర్టు న్యాయవాది డాక్టర్ కృష్ణనాయక్‌ను అపాయింట్ చేశారని గురువారం ఆయన తెలిపారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ తాను 16 సంవత్సరాల నుండి న్యాయవాదా వృత్తిలో ఉంటూ పేదల పక్షాన అనేక వాదనలు హైకోర్టులో వినిపించానన్నారు. తనమీద మీద నమ్మకంతో అవకాశం ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలియజేసారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన మండల అధికారులు

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఈనెల 27 న జరిగే నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో భాగంగా స్థానిక జెడ్పీహెచ్ఎస్ లో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాన్ని గురువారం తాసీల్దార్ సురగి సైదులు, ఎంఈవో పి.సత్యనారాయణ రెడ్డి ఎస్ఐ రవిందర్ లు కలిసి పరిశీలించారు. మండలంలో మొత్తం 93 మంది టీచర్స్ ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని, దానికి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. వారి వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఉపాధ్యాయులు, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఎస్సారెస్పీ కెనాల్ నుండి రైతులు వ్యవసాయం కోసం విడుదల చేసిన నీటిని చివరి ఆయకట్టు వరకు అందించే దిశగా మిషన్ భగీరథ ద్వారా రాబోయే వేసవికాలంలో తాగునీటిని ప్రతి గ్రామంలో ఎటువంటి ఇబ్బందులు కలవకుండా అందించేందుకు ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి హరి ప్రసాద్, ఎంపీడీవో లాజర్, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ ఈ మహేష్ ,మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, ఇరిగేషన్ ఏఈ అమర్, తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్‌లను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మునగాల

పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ప్రింటర్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు కోరారు. గురువారం ముకుందాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ప్రింటర్లను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నంద్యాల కోటిరెడ్డి, ఐపీఎస్ చొరవతో ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆర్థిక సహాయంతో ఆటోను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాఠశాల ఆవరణలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని రెండు సీసీటీవీ కామెరాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పందిరి శ్రీనివాసరెడ్డి, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు హనుమంతరాజు, కోటిలింగం, లక్ష్మణ్, బాదే అంజి, నర్ర సుధాకర్ రెడ్డి, నర్రా ఎల్లారెడ్డి, పందిరి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

రుణమాఫీ కోసం..నిరీక్షణ

- మాఫీపై ఆందోళన.. స్పష్టత ఇవ్వని ప్రభుత్వం
- ప్రతిపక్ష బీఆర్ఎస్ అధికార పక్షంపై విమర్శల దాడి
- ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూపులు

నవతెలంగాణ-కోదాడటౌన్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలు పూర్తిస్థాయిలో అమలు జరగడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రూ.2 లక్షలలోపు రుణం తీసుకున్న వారి రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయలేదని రైతులు విమర్శిస్తున్నారు. ఒకవైపు రైతులు మరోవైపు ప్రతిపక్ష పార్టీలు ఆందోళనలు చేస్తున్న సంగతి తెలిసిందే. గత నెల 28న నల్లగొండలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై రైతు మహా ధర్నా కార్యక్రమం నిర్వహించిన సంగతి తెలిసిందే.

గత ఆగస్టు నుంచి నాలుగు విడతలుగా రుణమాఫీ చేశారు. కానీ జిల్లాలో మరో 15 వేల మంది రైతులు రుణమాఫీకి దూరంగానే ఉన్నారు. రెండు లక్షల లోపు రుణాలు తీసుకున్న రైతుల రుణాల మాఫీకి ప్రభుత్వము మార్గదర్శకాలు జారీ చేసింది. కానీరెండు లక్షలకు పైగా రుణాలు తీసుకున్న రైతులకు మాఫీకి సంబంధించి మార్గదర్శకాలు జారీ చేయలేదు. దీంతో రైతులు నిరీక్షిస్తున్నారు. సంవత్సర కాలంగా మార్గదర్శకాలు జారీ చేయకపోవడం పట్ల ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వము రెండు లక్షల పైబడి రుణాలు తీసుకున్న వారంతా వడ్డీ చెల్లిస్తే మాఫీ అవుతుందని ప్రకటించినప్పటికీ నేటికీ అమలుకు నోచుకోవడం లేదు. రుణమాఫీ చేయకుండానే మరో నాలుగు పథకాలను ప్రవేశపెట్టి అమలు



చేస్తుండడంతో రుణమాఫీపై రైతులు ఆశలు వదులుకున్నారు. సూర్యాపేట జిల్లాలో 1,40,000 మంది రైతులు రుణాలు తీసుకున్నట్లు అధికారులు నిర్ణయించారు. ఇప్పటివరకు నాలుగు విడతల్లో 95,350 మంది రైతుల రుణమాఫీ జరిగినట్లు అధికారులు తెలిపారు. 14,600 మంది రైతులకు పలు కారణాల కారణంగా రుణమాఫీ చేయలేదు. రెండు లక్షలకు పైగా రుణాలు తీసుకున్న వారు 30 వేల మంది రైతులు ఉన్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. సూర్యాపేట జిల్లాలో మొదటి విడతలో 56,217 మంది రైతులకు రుణమాఫీ కాగా రెండో విడతలో 26,376 మంది రైతులకు రుణమాఫీ అయింది. మూడో విడతలో 12,757 మంది, నాలుగో విడతలో 15,009 మంది రైతులకు రుణమాఫీ జరిగింది. మరో 14,600 మంది రైతులకు రుణమాఫీ కావలసి ఉంది. వడ్డీ చెల్లించినప్పటికీ రుణమాఫీ జరుగుతుందా అనే సందేహం రైతుల నుండి వ్యక్తం అవుతుంది. అమలు కాని హామీలు ఎందుకు ఇవ్వాలని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా విషయంలో ప్రభుత్వము విఫలమైందని పలువురు రైతులు ప్రతిపక్ష పార్టీల నాయకులు విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి లబ్ధి పొందేందుకు ప్రతిపక్ష పార్టీలు ప్రయత్నిస్తుండగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఎన్నికల్లో అధిపత్యాన్ని నిలుపుకునేందుకు అధికార పార్టీ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. రైతు భరోసాను రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం కష్టమేనని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

వెంటనే రుణమాఫీ చేయాలి: రైతు సంఘం రాష్ట్ర నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలి. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడంలో విఫమైందని రైతులకు కనీస రైతులకు పెట్టుబడి సహాయం అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని వారికి వెంటనే సకాలంలో రుణమాఫీ తో పాటు రైతు పెట్టుబడి డబ్బులు కూడా జమ చేయాలని కోరారు.

బ్యాంక్ ఖాతాలు అందరికీ అవసరం

నవతెలంగాణ-ఆలేరు టౌన్

బ్యాంకు ఖాతాలు ప్రతి విద్యార్థికి అవసరమని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆలేరు మేనేజర్ యాగటీల చంద్రశేఖర్ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్సిసి ఆధ్వర్యంలో నూతన బ్యాంకు ఖాతాల ఓపెనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి విషయానికి అకౌంట్లు ముఖ్యమని, అందుకే తాము విద్యార్థులు అందరికీ బ్యాంకు ఖాతాలు అందజేయనున్నామని తెలిపారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రావుల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు స్కాలర్షిప్లకు గాని, ట్రాన్స్ఫర్ట్ కు సంబంధించిన డబ్బులకు గాని రకరకాల పోటీ పరీక్షలకు బ్యాంకు అకౌంట్లు తప్పనిసరిగా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్, కస్టమర్ సర్వీస్ పాయింట్ ఇంచార్జ్ రామ్మోహన్, ఉపాధ్యాయులు పో రెడ్డి రంగయ్య, పసుపులేటి నరేంద్ర స్వామి, జె. సైదులు, ఆర్ సైదులు, సత్యనారాయణ, శంకర్ రెడ్డి, శ్రీధర్, మల్లేశం, స్వర్ణలత, సుజారాణి, జ్ఞాన ప్రసూన, రాధిక పాల్గొన్నారు.

ఊటీని తలపించిన భువనగిరి

- 9 గంటల వరకు భువనగిరిని కమ్మేసిన పొగ మంచు



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరిని గురువారం ఉదయం పొగ మంచుతో కమ్మేయడంతో ఊటీని తలపించింది. భువనగిరి ఖిల్లా 8 గంటల వరకు పొగ మంచుతో కనబడలేదు. రోడ్లంతా పొగ మంచు ఉండటంతో జాతీయ రహదారిపై వెళ్లే వాహనాలు తమ వేగాన్ని తగ్గించుకున్నాయి. మంచు కురియడంతో మొక్కలపై, చెట్లపై ఆ నీటి బింధువులు ముత్యాల మెరుస్తూ కనపడ్డాయి. వాతావరణం ఆహ్లాదకంగా ఉండడంతో ప్రజలు ఆస్వాదించారు. ఈ సుందర దృశ్యాలను భువనగిరి శివారు ప్రాంతాలలో కెమెరాల్లో బంధించుకున్నారు. గాలిలో తేమ 100శాతం ఉండడంతో పాటు 18 డిగ్రీల సెంటిగ్రేడ్ వాతావరణం చల్లబడ్డది. గంటకు ఐదు కిలోమీటర్ల వేగంతో పొగ మంచు గాలులు వచ్చాయి.

వివరణకు ప్రయత్నించగా అందుబాటులోకి రాని తహశీల్దార్

కొందరు భూ అక్రమార్కులు చనిపోయిన వ్యక్తి పేరిట ఉన్న భూమిని మరొకరితో ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసి ఆ భూమిని ఇతరులకు అమ్మి రూ.20లక్షలు స్వాహా చేశారు. ఈ ఘటన గుండాల మండల కేంద్రంలో వెలుగు చూసింది. ఈ వ్యవహారంలో డాక్యుమెంట్ రైటర్, రియల్టర్, తహసీల్ దార్ సిబ్బంది కీలకంగా వ్యవహరించారు. వ్యవహారం బయటికి పొక్కడంతో రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేశారు.



గుండాలలో.. భారీ భూస్కాం

- చనిపోయిన వ్యక్తి పేరిట ఉన్న భూమి మరొకరితో ఇతరులకు రిజిస్ట్రేషన్
- ఆధార్‌కార్డు మార్చి 9 ఎకరాల 17 గుంటల భూమి రిజిస్ట్రేషన్
- ఆ భూమిని ఇతరులకు అమ్మిన కేటుగాళ్లు
- చేతులు మారిన సుమారు 20 లక్షల రూపాయలు
- ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన ఓ డాక్యుమెంట్ రైటర్,రియల్టర్
- మామూళ్లు తీసుకొని రిజిస్ట్రేషన్ చేసిన తహసీల్దార్ సిబ్బంది..?
- వ్యవహారం బయటికి పొక్కడంతో రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసిన వైనం
- రెండు రోజులుగా ఆఫీస్ కి రాని తహసీల్దార్,సీనియర్ అసిస్టెంట్,ధరణి ఆపరేటర్

నవతెలంగాణ-గుండాల

గుండాల మండల కేంద్రంలో ఇటీవల భారీ భూ స్కాం చోటుచేసుకుంది. చనిపోయిన వ్యక్తి బతికున్నట్లు ఆధార్ కార్డుమార్చి ఇతరులకు భూమి రిజిస్ట్రేషన్ చేయించిన ఇద్దరు వ్యక్తులు. ధరణిలో స్లాట్ బుక్ చేసుకుని రిజిస్ట్రేషన్ సమయంలో ఆధార్ కార్డులో సయ్యద్ ఇబ్రహీం పేరు స్థానంలో మమ్మద్ యూసుఫోద్దీన్ పేరుగా మార్చి ఫోటోలు తీయగా, డిజిటల్ సంతకం క్లియర్ చేసే సమయంలో బతికున్న వ్యక్తి మీ సేవలో వేలిముద్ర వేయగా సయ్యద్ ఇబ్రహీం ఫోటో మరియు వివరాలు బయటపడ్డాయి. గుండాల రెవెన్యూ శివారులోని 107 సర్వే నెంబర్‌లో మహ్మద్ యూసుఫోద్దీన్ పేరిట 9 ఎకరాల 17 గుంటల భూమి కలిగి ఉన్నాడు. అట్టి భూమి డిజిటల్ సంతకం కాక పెండింగ్లో ఉండగా అటువైపు కన్నేసిన ఓ డాక్యుమెంట్ రైటర్, రియల్టర్ కలిసి అట్టి డిజిటల్ సంతకాన్ని 2024 డిసెంబర్ 12న క్లియర్ చేయించారు. ఇట్టి వ్యక్తి గత 8 సంవత్సరాల క్రితమే చనిపోగా ఆ వ్యక్తి స్థానంలో మరొక వ్యక్తి సయ్యద్ ఇబ్రహీంని తీసుకువచ్చి ఈనెల 11న 177 సర్వే నెంబర్‌లోని భూమిని డాక్యుమెంట్ నెంబర్ 132/2025తో మాదరబోయిన నర్సింహులు పేరున 5 ఎకరాలు, డాక్యుమెంట్ నెంబర్ 131/2025తో మంద మహేశ్వరి పేరున నాలుగు ఎకరాల 17 గుంటలు రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన డాక్యుమెంట్ రైటర్, రియల్టర్‌ల ద్వారా దాదాపు రూ.20 లక్షల రూపాయలు చేతులు మారాయి. ఈ వ్యవహారమంతా బయటికి పొక్కడంతో హడావుడిగా తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది బుధవారం ఆఫీస్ వదిలేసి రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసే పనిలో భాగంగా వెళ్లిపోయారు. అదేరోజు సాయంత్రం అట్టి భూమి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు క్యాన్సిల్ చేశారు. తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది మామూలు తీసుకొని రిజిస్ట్రేషన్ చేశారని వాదనలు మండల వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. రెండు రోజులుగా ఆఫీస్‌కి రాని తహశీల్దార్, వ్యవహారం బయటికి వచ్చినప్పటి నుండి సీనియర్ అసిస్టెంట్, ధరణి ఆపరేటర్లు కార్యాలయానికి మొహం చాటేశారు.

దీనిపై వివరణ కోసం నవతెలంగాణ విలేకరి తహసీల్దార్‌కు పలుమార్లు ఫోన్ చేసినా స్పందించలేదు.

పల్లెబాట పట్టిన కలెక్టర్

- ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, పరిష్కారానికి ఆదేశాలు



నవతెలంగాణ-బొమ్మలరామారం

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెల్లవారుజామున బొమ్మలరామారం మండలంలో యావపూర్ తండాలో జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులతో కలిసి గురువారం ఆకస్మిక పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా గ్రామ ప్రజలతో మాట్లాడుతున్నప్పుడు గ్రామంలో ఎక్కువగా కూరగాయలు, ఆకు కూరలు పండిస్తున్నట్లు చెప్పారు.అనంతరం కలెక్టర్ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆర్గానిక్ శాస్త్రవేత్త రాజేందర్ రెడ్డి ఫోన్ చేసి రైతులకు సూచనలు చేయాలని కోరారు. ప్రజలు గ్రామంలో కరెంట్ సింగిల్ ఫేస్ వస్తుందని, దీని వలన చాలా ఇబ్బంది అవుతుందని చెప్పిన వెంటనే ఎలక్ట్రిసిటీ ఎస్ఈకి ఫోన్‌లో మాట్లాడి సత్వరమే 25 కేవీ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయమని చెప్పి, కాంట్రాక్టర్‌తో కూడ ఫోన్‌లో మాట్లాడి ట్రాన్స్ఫార్మర్ గద్దె సాయంత్రం వరకు కట్టాలని ఆదేశించారు. ప్రజలు గ్రామంలో లారీల నుండి విపరీతమైన దుమ్ము వస్తుందని, రోడ్డు మంజూరైందని, కానీ పనులు జరగడం లేదని చెప్పగానే వెంటనే కాజీపేట నుండి తుముకుంట రోడ్ ఆర్ అండ్ బీ ఈఈతో మాట్లాడి రోడ్డు పనులు స్పీడప్ చేయాలని ఆదేశించారు.పానుగంటి రాజు నాయక్ అనే వ్యక్తి తన భూ సమస్యతో గత 2 సంవత్సరాల నుండి ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరుగున్నానని చెప్పగానే వెంటనే ఎమ్మార్వోతో మాట్లాడి సాయంత్రం వరకు రైతు భూ సమస్య పూర్తి చేసి ఆదేశించారు. ప్రజలు స్కూల్ మూసేశారని చెప్పడంతో ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరు కూడా తమ పిల్లలను ప్రభుత్వ స్కూల్ లో చేర్పించాలని, వచ్చే విద్యా సంవత్సరంలో స్కూల్ ప్రారంభించి టీచర్స్ ను అలాట్ చేస్తామని గ్రామ ప్రజలకు చెప్పారు. అలాగే గ్రామంలో అందరూ కలిసి తీర్మానం చేసి ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారిని సునంద,అసిస్టెంట్ సివిల్ సప్లై రోజా, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో రాజా త్రివిక్రమ్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో కరువు భత్యాలను చెల్లించలేని ప్రభుత్వం

- బొగ్గు గనుల శాఖ కేంద్ర మంత్రి గంగపురం కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్రంలో ఉద్యోగుల కరువు భత్యాలను చెల్లించలేని ప్రభుత్వం ఉందని బొగ్గు గనుల శాఖ కేంద్ర మంత్రి గంగపురం కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం భువనగిరిలో ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 27వ తేదీన నిర్వహించే 3 శాసనమండలి ఎన్నికల్లో బీజేపీ తరపున అభ్యర్థులు పోటీ చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పట్ల ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉందని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలను నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వము చిత్తశుద్ధితో పనిచేయడం లేదన్నారు. గత ప్రభుత్వం 317 జీవో తీసుకువచ్చి ఉద్యోగులను అనేక రకాల ఇబ్బందులను గురిచేసిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మాయిలకు స్కూటీలు ఇస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. బీజేపీ అభ్యర్థి సర్వోత్తమ రెడ్డి ఉపాధ్యాయుల సమస్యలపై అనేక పోరాటాలు చేశారని తెలిపారు. సామాజిక కార్యకర్త రాజలింగం హత్యపై ఉన్నత స్థాయి దర్యాప్తు చేయాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో హత్యలు, గుండాయిజాలకు తావు లేదన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు ప్రభుత్వ అక్రమాలపై కోర్టులో కేసులు వేసినందుకు హత్య జరిగిందని ఆరోపణలు ఉన్నాయన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని పోలీసులను కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ బిజెపి రాష్ట్రస్థాయి నాయకులు కాసం వెంకటేశ్వర్లు, పాశం భాస్కర్, నర్ల నర్సింగరావు, వేముల అశోక్, పడమటి జగన్మోహన్ రెడ్డి, చందా మహేందర్, వట్టిపల్లి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు అశోక్, పోతంశెట్టి రవీందర్, రత్నపురం బలరాం పాల్గొన్నారు.

ఘనంగా మహా కుంభాభిషేక సంప్రోక్షణ ఉత్సవాలు



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న స్వామివారి సువర్ణ దివ్య విమాన రాజ గోపురం మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవాలు గురువారానికి రెండు రోజుకు చేరుకున్నాయి. శ్రీ వనమాలే మఠం 31వ మధురకవి రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో అనువంశిక ధర్మకర్త భాస్కరాయుని నరసింహమూర్తి, ఈవో ఏ భాస్కరరావు, డీఈఓ భాస్కర్ శర్మ ఆలయ ప్రధాన అర్చకులు నల్లంతిగల లక్ష్మీ నరసింహ చార్యులు,కాండూరి వెంకటాచార్యులు, ఉప ప్రధానార్చకులు నరసింహమూర్తి అధికారులు పాల్గొన్నారు. సాయంత్రం జొన్నలగడ్డ సత్య శ్రీరామ్‌తో కర్ణాటక సంగీతం, వనజ ఉదయ బృందం కూచిపూడి నృత్యం ,లోహిత చలసాని బృందం కూచిపూడి నృత్యం భక్తుల్ని అలరించింది.

సంప్రోక్షణకు 14 నదుల జలాలు..

శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో జరుగుతున్న మహా కుంభ సంప్రోక్షణకు దేశంలోనే ప్రముఖ నదులైన గోదావరి, పెన్ గంగా, యమునా, గంగా, ప్రయాగ్రాజ్ త్రివేణి సంగమం, సరయు, గోమతి ,నర్మదా ,మంజీరా తాలిపేరు, హరిద్ర, కృష్ణ, తుంగ,భద్ర నదుల నుండి నీళ్లను (తీర్థం)దేశ నలుమూలల నదులు నుండి తెప్పించి గురువారం యజ్ఞశాల కళాశాలలో కలిపారు.



కాంగ్రెస్ పాలనలో ఆకలి చావులు ఆత్మహత్యలు

- మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

నవతెలంగాణ-రాజాపేట

కాంగ్రెస్ పాలనలో ఆకలి చావులు ఆత్మహత్యలు తప్ప అభివృద్ధి శూన్యమని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ఆరోపించారు. గురువారం రాజపేట మండలం నమిల గ్రామంలో ఇటీవల మృతి చెందిన గీత కార్మికుడు పాలసిద్దులు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. సీపీఐ నాయకులు గవ్వల బిక్షపతి మృతిచెందగా కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రాజపేటలో విలేకరులతో మాట్లాడారు. గీత కార్మికుల ప్రమాదం నివారించేందుకు కేసీఆర్ ప్రభుత్వం సేఫ్టీ మోకులు ఇవ్వాలని నిర్ణయిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా పంచింది లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, తుర్కపల్లి మాజీ ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింలు, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు పులి చంద్రమౌళి, ఉల్లి రమేష్, మాడోత్ లక్ష్మణ్, మోత్కుపల్లి నవీన్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుంటి కృష్ణ, బిళ్ళకుదురు రాజు, మహేందర్ గౌడ్, రాములు నాయక్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT YADADRI BHUVANAGIRI (MINORITY AND GUARDIANSHIP MATTER)

IN THE MATTER OF SEEKING PERMISSION TO ALIENATE THE MINOR PROPERTY i.e., Property of Bathini Vyshnavi, D/o.Dharma Raju Bathini Age : 10 years Occu: Student

G.W.O.P.No. 01 of 2024

Between:
Dharma Raju Bathini ...Petitioner
And
To whomsoever it may concern ...Respondent

NOTICE

TO,
To whomsoever it may concern
The Petitioners herein filed the above case U/sec 6 & 8 of guardianship act 1956 before the hon'ble court for grant of permission to sell the petition schedule property i.e Open plot bearing No.209 (residential zone) admeasuring an extent of 250 sq.Yards or 209.03 Sq.Mtrs in LOVA's GREEN WAY vide Layout file No.104395/LO/Plg/HMDA/2013 in Sy.Nos.552, 549, 548, 550, 553/A, 552/A and 548/Ru, situated Israipally Kunta, Bibinagar, Yadadri Bhuavanagiri Hence if any person is having any objection (s) to may file their objections

Before the above mentioned is required to appear before the Hon'ble Court either in person of through counsel on **Dt: 03/march/2025 at 10.30 a.m.** failing which the matter will be heard and decided in your absence. If nobody appears before the Hon'ble Court on the side date the petitioner shall be declared as guardian to ward as nobody is having objection(s) in this regard.

// BY ORDER OF THE COURT //
SD/- PASUNURI MURALI
ADVOCATE
CELL :9618334233



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని రాజీవ్ స్మారక ట్రస్టు ఛైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో గురువారం మున్సిపాలిటీలోని 13వ వార్డు రామ్‌నగర్‌కు చెందిన ఉప్పలపల్లి సత్తమ్మకు 15వేల రూపాయలు, జైకేసారం గ్రామానికి చెందిన తాటి కిష్టయ్యకు 15వేల రూపాయల ఆర్థికసాయాన్ని ట్రస్టు కార్యదర్శి ఎమ్.ఎ.ఖయ్యూమ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ ట్రస్టు ద్వారా నిరుపేద కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కె.జానీబాబు, పల్చం సత్యం, నయీమ్ సౌదాగర్, చామకూర రాజయ్య, జీంద్రు అంజిరెడ్డి, ఢిల్లీ శేఖర్‌రెడ్డి, కొర్వారి సైదులు, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలు భేష్

నవ తెలంగాణ-మోటకొండూరు

మండలంలోని చందేపల్లి గ్రామానికి చెందిన బొట్ల స్వప్న(48) తల వెనక భాగంలో పెద్ద చీము గడ్డ నొప్పితో మండల ఆరోగ్య కేంద్రంలో చికిత్స తీసుకోగా త్వరగా కోలుకోవడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రైవేట్ హాస్పటల్‌లో రూ.30 వేలు ఖర్చు వరకు వచ్చేదని ఎలాంటి ఖర్చు లేకుండానే నయం కావడంతో వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలుపగా, డాక్టర్ విజయ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల ఆరోగ్య కేంద్రంలో ప్రజలు మరింత వైద్య సేవలు వినియోగించుకోవాలని కోరారు.

రైతు సంఘం కౌన్సిల్ సమావేశం

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలం రైతు సంఘం విస్తృత కౌన్సిల్ సమావేశం గురువారం మండల కేంద్రంలో జరిగింది. ఈ సమావేశం ఒగ్గు కరుణాకర్ అధ్యక్షతన 8 గ్రామాల నుండి రైతులు పాల్గొని మండలంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గూర్చి చర్చించారు. మండలంలో గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం చేయడంతోనే రైతులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా నాయకుడు కొల్లూరి రాజయ్య అన్నారు. రైతుల సమస్యల పై మార్చి ఒకటో తారీఖున యాదాద్రి భువనగిరి జిల్లా రైతు సంఘం జిల్లా మూడవ మహాసభ కాచారం ధర్మారెడ్డి గూడెం చౌరస్తాలో జరుగుతుందన్నారు. మండలం నుండి అధిక సంఖ్యలో రైతులు పాల్గొనాలన్నారు. మండలంలో రైతు సంఘం కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా ఒగ్గు కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా ముక్క పోశయ్య నర్సింగ్, లింగం లను ఎన్నుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి చిగుర్ల లింగం, మూల పోశయ్య మూల హరినాథ్, మాచర్ల నరసయ్య, దేవి సత్తయ్య, గొల్లూరి రాములు, ఊటుకూరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఫిర్యాదులు చేసేందుకు ప్రత్యేక బాక్సును ఏర్పాటు చేశారు. ఇన్‌చార్జి తహసిల్దార్ వెంకటేశ్వర్లు రెడ్డి ఈ బాక్స్‌ను తహసీల్దార్ కార్యాలయం ప్రవేశ మార్గంలో ఏర్పాటు చేశారు. తహసిల్దార్‌ల గూగుల్ సమావేశంలో వీరారెడ్డి ఇట్టి ఆదేశాలు జారీ చేయగా, ప్రతి శనివారం ఫిర్యాదుల బాక్సులోని ఫిర్యాదులను తీసుకొని ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి అవసరమైతే జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూడా ఫిర్యాదులను పంపనున్నట్లు, పరిష్కారం కోసం సంబంధిత శాఖల వారికి అందజేసి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ఇన్‌చార్జి తహసిల్దార్ వెంకటేశ్వర రెడ్డి చెప్పారు. ఫిర్యాదుల పెట్టే ఏర్పాటు సంతోషకరమని, బాక్స్ లో వేసిన ఫిర్యాదులకు స్పందించి చర్యలు తీసుకుంటే రైతులు, ప్రజలు అభినందిస్తారని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్ తెలిపారు.

నర్సిరెడ్డి గెలిస్తేనే ఉపాధ్యాయ ఓటర్లు గెలిచినట్టు

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి



నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ, వరంగల్ ,ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి, అలుగుబెల్లి నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటరు గెలిచినట్లు అని, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక ఓట్లత గెలిపించాలని, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి ఉపాధ్యాయ ఓటర్లకి పిలుపునిచ్చారు. గురువారం ఆలేరు మండలంలోని వివిధ పాఠశాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం పట్టణంలోని టీఎన్జీవో భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లని, ఇంకెవరు గెలిచినా వారు వెంటనే అధికార పార్టీలో చేరిపోయే అవకాశవాదులేనని అప్పుడు ఓటర్ ఓడిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, నర్సిరెడ్డి చొరవతోనే టెట్ వివాదం పరిష్కారమైందన్నారు. తనకు మంజూరైన నియోజకవర్గ అభివృద్ధి నిధులను 100 శాతం పాఠశాలలు, కళాశాలల వివిధ రకాల అభివృద్ధి పనులకు కేటాయించారన్నారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు, టాప్ర రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగా అరుణమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు, సీనియర్ నాయకులు పెండెం నాగర్జున, కృష్ణారెడ్డి, మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు వై వెంకటేశ్ యాదవ్, ఎం డి సయ్యద్, జిల్లా కమిటీ సభ్యులు బి.నర్సిరెడ్డి, కార్యకర్తలు వి సిద్దేశ్వర్, కే సత్యనారాయణ, ఎ నరేష్, పి భాస్కరాచారి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందించాలి



- డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రిలో శాశ్వత సూపరింటెండెంట్‌ను నియమించి పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. గురువారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని రోగులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో ఎక్స్ రే, స్కానింగ్ పరికరాలు అందుబాటులో ఉన్నా రేడియాలజిస్ట్ లేకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయన్నారు. అంబులెన్స్ వెహికల్ ఉన్నా డ్రైవర్ లేకపోవడంతో నిరుపయోగంగా ఉందన్నారు. ఆసుపత్రి రిజిస్టర్‌లో 15 మంది నర్సులు ఉన్నా పూర్తిస్థాయిలో పనిలో లేకపోవడం విచారకరమన్నారు. కంప్యూటర్ ఆపరేటర్ లేకపోవడంతో ల్యాబ్ పనులు సజావుగా సాగడం లేదన్నారు. అన్ని రకాల మెడిసిన్స్ అందుబాటులో ఉంచాలని డిమాండ్‌చేశారు. నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని సందర్శించారు. త్వరితగతిన వంద పడకల ఆసుపత్రిని పూర్తిచేయాలని డిమాండ్‌చేశారు. ఈ సర్వేలో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. సర్వే కార్యక్రమంలో డ్యూటీ డాక్టర్ దేవేందర్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.ఖయ్యూమ్, గుడ్డేటి సుర్జీత్, జిల్లాకమిటీ సభ్యులు రత్నం శ్రీకాంత్, నాయకులు సుక్క శ్రీకాంత్, బోయ పృథ్వీ, బర్రె రవితేజ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణలో పాలకులు విఫలం

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్



నవతెలంగాణ-భువనగిరి

నిత్యం వందలాది మంది ప్రయాణం చేసే రోడ్డులను మరమ్మతులు చేసి ప్రయాణికులకు ఇబ్బంది లేని ప్రయాణం కల్పించడంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధికారులు, స్థానిక శాసనసభ్యులు ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలం అయ్యారని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. గురువారం భువనగిరి నుండి హనుమకొండ, జనగాం, తొర్రూర్ వెళ్లే రహదారి మాస్ కుంట వద్ద గుంతల మయమై అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్న తరుణంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గుంతల మయమైన రోడ్డును మట్టితో పూడిచారు. అనంతరం వారు మాట్లాడుతూ రోడ్డు భద్రతా వారోత్సవాలను నిర్వహిస్తున్న ప్రభుత్వాలు కనీసం రోడ్డు మరమ్మత్తుల పట్ల సోయి లేకుండా ఉన్నారన్నారు. కళ్ళ ముందే ప్రమాదాలు జరుగుతున్న కనీసం పట్టించుకునే పరిస్థితి లేదని, ప్రాణాలు పోతే తప్ప ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించరా అని వారు ప్రశ్నించారు. భువనగిరి నుండి హనుమకొండ జనగాం తొర్రూర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంకు వెళ్లే రహదారి వెంట రోజుకు వందల సంఖ్యలో వాహనాలు ప్రయాణికులు ప్రయాణం చేస్తుంటారు రోడ్డు గుంతల మయంగా మారి అనేక ప్రమాదాలు జరుగుతున్న స్థానికంగా ఉన్న శాసనసభ్యులు కనీసం దృష్టి పెట్టకుండా మొద్దు నిద్రలో ఉన్నారని వారు ఎద్దేవా చేశారు. గతంలో పరిపాలించిన టిఆర్ఎస్, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజల పట్ల ప్రజల ఇబ్బందుల పట్ల కనీసం పట్టించుకునే పరిస్థితి లేదని వారు అన్నారు. వెంటనే ఆర్ అండ్ బి అధికారులు స్థానిక శాసనసభ్యులు స్పందించి గుంతల మయమైన రోడ్ల స్థానంలో నూతన బీటీ రోడ్డు నిర్మాణం చేసి వాహనాదారులను ప్రమాదాలను నిలువరించాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దయ్యాల మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, నాయకులు ఎండి సాజీద్, సోహెల్, ప్రవీణ్, ఫయాజ్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- సంఘం రాష్ట్ర కార్యదర్శి పైల్ల గణపతి రెడ్డి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ కు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, పైల్ల గణపతి రెడ్డి, ఆ సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరు మండల కేంద్రంలో గురువారం రోజున తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సమావేశం ప్రజాసంఘాల కార్యాలయంలో జూకంటి రామచంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు కేటగిరుల వారిగా వేతనాలు ఇవ్వాలని అన్నారు. 11వ పిఆర్సి ప్రకటించిన విధంగా జీవో నెంబర్ 60 ప్రకారం గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా జూకంటి రామచంద్రయ్య, అధ్యక్షులుగా గ్యాగపాక నర్సింగారావు, ఉపాధ్యక్షులుగా మునిగే మహేందర్, ఎర్ర చంద్రశేఖర్, కోశాధికారి యాదగిరి, సహాయ కార్యదర్శిగా కరుణాకర్, గుండె రాములు, లక్ష్మణ్,, పర్రేనీలమ,లను 9 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బిక్షపతి ,గౌరవ సభ్యులు సిఐటియు జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ , ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా కందుల ఉప్పలమ్మ గ్యార, అంజయ్య బడుగుల, సీతారాములు, గుమ్మడి రామచంద్రు ,సాండ్ సుగుణ, మరిపెల్లి ఎల్లమ్మ, చిట్యాల మైసయ్య,ముత్యాల కుమార్, పట్టేగూడెం సుగుణ ,యాదగిరి, గాదపాక కవిత, దేవదానం, నరసింహ, ఎర్ర చంద్రశేఖర్, బక్క పాపమ్మ, జంగిటి సుజాత, గ్యాలవరమ్మా గ్యార రాములు, గ్యార లక్ష్మి, ముజబాక యాకూబ్, సువర్ణ, అజయ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
మనసు తెలుగు దినపత్రిక
4
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | ఫిబ్రవరి 21, 2025 | www.navatelangana.com

సమయానికి విధులకు హాజరు కాని పశువైద్యాధికారి



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో పశు ఆరోగ్య ఉపకేంద్రంకు గత ఐదు నెలల నుంచి వైద్యాధికారి సమయానికి విధులకు హాజరుకాకుండా ప్రైవేటు వ్యక్తితో ఊరిలో వైద్యం నిర్వహించడం వల్ల పశువులకు ప్రాణ హాని కలుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమయపాలన పాటించని పశు వైద్యాధికారి ని వద్దని గ్రామస్తులు డిమాండ్ చేస్తు గురువారం పశు వైద్యశాల ముందు గ్రామస్తులు నిరసనకు దిగారు. గతంలో చాలాసార్లు ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందన్నారు. సరైన వైద్యం అందక పశువులను కసాయికి తక్కువ రేట్లకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చిందని, ఇకనైనా అధికారులు దృష్టి సారించి పెద్దకాపర్తి గ్రామానికి సరైన వైద్యాధికారిని నియమించాలని కోరారు.

ఎమ్మెల్యే వీరేశంకు ప్రత్యేక ఆహ్వానం

నవతెలంగాణ-రామన్నపేట



ఈ నెల 23న ఎల్లంకి గ్రామంలో నిర్వహించే శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ 22వ కల్యాణ వార్షికోత్సవ మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ను రావలసిందిగా ప్రత్యేకం ఆహ్వాన పత్రికను గురువారం నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పున్న రమేష్, అటిపాములు పెద్దలు, గంజి భాస్కర్, తాటిపాముల లింగస్వామి, కిరణ్ కుమార్, చెన్నోజు ఉపేంద్ర చారి, చెన్నోజు నరసింహ, కంబలపల్లి యాదగిరి పాల్గొన్నారు.

నీళ్లందించడంలో అధికారులు విఫలం

- గోదారి నీళ్లందక ఎండుతున్న వరి పొలాలు
- రైతుల మధ్య చిచ్చులు పెడుతున్న ఇరిగేషన్ అధికారులు
- రోడ్డు పై రాస్తారోకో చేసిన పెన్ పహాడ్ రైతులు

నవతెలంగాణ- ఆత్మకూర్(ఎస్)



వరి పంటల సాగు కోసం వార బంది ప్రకారం నీళ్ల అందిస్తామని ముందుగా చెప్పిన పాలకులు నిల్లు ఇవ్వడంలో విఫలమయ్యారు. వారం రోజులు వచ్చే నీళ్లలో పంపకాల్లో రైతుల మధ్య అధికారులు వివాదాలు పెడుతున్నారు. ప్రతివారం నీటి కోసం రోడ్డుపై అందోళనకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆత్మకూరు మండలం కోటి నాయక్ తండ వద్ద ఎస్సారెస్పీ మెయిన్ కెనాల్ డి బి ఎం 71 కాల్వకు నీళ్ల అందించాల్సిన అధికారులు నీళ్ల విడుదల చేసి నాలుగు రోజులు గడుస్తున్నా పెన్ పహాడ్ మండలానికి నీళ్ల రాకపోవడంతో వరి పొలాలు ఎండుతున్నాయని గురువారం సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారికోటి నాయక్ తండ ఎస్ఆర్ఎస్పి బ్రిడ్జి పై ఆందోళనకు దిగారు. వార బంది ప్రకారం ఈ నెల 16న గోదావరి జలాలు విడుదల చేసిన అధికారులు ప్రధాన కాలువకు నీల్లు అందించకుండా 36 ఎల్ కాల్వ ద్వారా మోతే మండలానికి మాత్రమే నీళ్ల తరలించడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. అధికారులు నీటి సరఫరా ఇవ్వడంలో పక్షపాతం చూపుతున్నారు. అంటూ నిరసనకారులు ఆందోళన వ్యక్తం చేశారు. నీటిని విడుదల చేసిన అధికారులు గేట్ల వద్ద సిబ్బందిని రక్షణ కోసం ఏర్పాటు చేయక పోవడం తో రాత్రి వేళల్లో గుర్తు తెలియని కొందరు వ్యక్తులు మెయిన్ కాలువ గేట్లు మూసివేసి నీళ్ల మళ్లిస్తున్నారంటూ ఆరోపించారు. గత 10 రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు ఏకంగా ప్రదాన కాల్వ గేట్ల కు వెల్డింగ్ లు చేసినా అధికారులు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.జిల్లా కలెక్టర్ రావాలంటూ నినాదాలు చేశారు.ఇరిగేషన్ ఏ ఏఈ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.సుమారు గంట వరకు రోడ్డు పై ఆందోళన చేయడం తో వాహనాలు కిలోమీటరు మేర స్తంభించాయి. ఇరిగేషన్ డీ ఈ రమేష్ తమ సిబ్బందితో వచ్చి మీ ప్రాంతానికి నీటిని విడుదల చేస్తామని హామీ ఇవ్వడం తో ఆందోళన విరమించారు. అనంతరం ప్రధాన కాలువకు మూసివేసిన గేట్ల ను క్రేన్ ద్వారా తీయడం తో మెయిన్ కెనాల్ నుండి నీటి సరఫరా ప్రారంభమైంది. ప్రతిసారి నీటి సరఫరాలో రైతుల మధ్య వివాదాలు పెడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.

కొండమల్లేపల్లి సీఐని మల్టీ జోన్ -2కు అటాచ్

- సీఐ పై అవినీతి ఆరోపణలే కారణం
- జిల్లా ఎస్పీ విచారణలో రుజువు

నవతెలంగాణ-కొండమల్లెపల్లి



అవినీతి,ఆన్లైన్ మీడియా వ్యక్తులకు సహకరించార నే ఆరోపణల నేపథ్యంలో కొండ మల్లేపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ్ గౌడ్‌ను మల్టీజోన్-2కు అటాచ్ చేస్తూ ఐజీ సత్యనారాయణ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి సీఐగా ఉన్న ధనుంజయగౌడ్ పై ఇటీవల సంచలనం సృష్టించిన నకిలీ జర్నలిస్టుల అక్రమ వసూళ్ల కేసు, అంతకుముందు కొండమల్లేపల్లి సర్కిల్ గుర్రంపూడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ములకలపల్లిలో మహిళ హత్య కేసులో అవినీతి కారణంగా ఎస్సై పై సస్పెన్షన్ వేటుపడింది. సీఐ పై ఆరోపణలు, తాజాగా గుడిపల్లి మండల కేంద్రంలోని వ్యక్తి హత్య కేసులో విచారణలో భాగంగా ఫోన్ నిందితునిపై థర్డ్ డిగ్రీ ఉపయోగించి నిందితునికి గాయాలు చేయడం, నిందితునికి చికిత్స అందించి రిమాండ్ చేయడం వంటి కార్యక్రమాలపై ఆరోపణలు రావడం, నకిలీ మీడియా వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా సీఐ ధనుంజయ గౌడ్, కట్టంగూర్ కానిస్టేబుల్ ఖలీల్ సహకరించినట్లు విచారణలో తేలగా,వివిధ ఆరోపణలపై నల్గొండ జిల్లాఎస్పీ శరత్ చంద్ర పవార్ అంతర్గత విచారణ చేపట్టి ఐజి సత్యనారాయణకి రిపోర్ట్ అందజేశారు. ఆరోపణలు రుజువు కావడంతో చర్యల్లో భాగంగా సీఐ ధనుంజయ గౌడ్ ని మల్టీజోన్ -2 కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తోంది. జిల్లాలో ఎలక్షన్ కోడ్ ఉండడంతో ఎలక్షన్ కోడ్ అనంతరం అవినీతిలో భాగం పంచుకున్న కొందరి అధికారులు, సిబ్బందిపై వేటుపడే అవకాశం ఉందని ఐజి సత్యనారాయణ తెలిపినట్లు సమాచారం.

క్రీడలతో మానసిక, శారీరక దృఢత్వం



- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట

క్రీడలు మానసిక శారీరక దృఢత్వాన్ని కలిగించడంతోపాటు పోటీ తత్వాన్ని పెంపొందింపచేస్తాయని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం మండలంలోని జనం పల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. క్రీడాకారులతో కలిసి కొద్దిసేపు కాసేపు క్రికెట్ క్రికెట్ ఆడరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సెల్ కు, సోషల్ మీడియాకు బానిసలు కాకుండా క్రీడల్లో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జినుకల ప్రభాకర్, బత్తుల కృష్ణగౌడ్, గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్, చుక్క శ్రవణ్, పల్లపు రాములు, లింగారెడ్డి, బండ దామోదర రెడ్డి, అక్కెనపల్లి నగేష్, బండ అంజిరెడ్డి, రేఖ సైదులు, నక్క ప్రవీణ్, గట్టు కృష్ణ, వంగాల గోపాల్, ఉపేందర్, పబ్బు వెంకటేష్, నక్క మల్లయ్య, రేఖ వెంకన్న, కన్నెబోయిన రవీందర్, తదితరులు ఉన్నారు.

మట్టిని తరలిస్తున్న టిప్పర్లు పట్టివేత

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి సమయాలలో అక్రమంగా మట్టి తరలిస్తున్న మూడు టిప్పర్ వాహనాలను బుధవారం రాత్రి పోలీసులు స్టేషన్‌కు తరలించారు. మట్టి మాఫియా అర్ధరాత్రి సమయంలో ఎలాంటి అనుమతి లేకుండా మేళ్ల చెరువు నుండి మట్టి తరలిస్తున్నారు.పెట్రోలింగ్‌లో భాగంగా పోలీసులు గస్తీ కాస్తుండగా ఈ వాహనాలు పట్టుబడ్డాయి. ఎలాంటి అనుమతులు లేకపోవడంతో పోలీసులు అర్ధరాత్రి సమయంలో వాహనాలను సాధన పరచుకొని స్టేషన్‌కు తరలించారు. గత కొన్ని రోజులుగా రాత్రి సమయాల్లో ఇటుకబట్టీలకు అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్లు తెలుస్తుంది. దీనిపై స్థానిక తహసీల్దార్‌కు రిపోర్టు పంపిస్తామని తహసీల్దార్ ఆదేశాల ప్రకారం వాహన యజమానులపై చర్యలు ఉంటాయని స్థానిక ఎస్సై జగన్ తెలిపారు. అనుమతులు లేకుండా మట్టిని తరలించే వాహనాలపై చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

బ్రహ్మకుమారి ఆశ్రమంలో శివ జయంతి వేడుకలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని బ్రహ్మకుమారి ఆశ్రమంలో గురువారం శివ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శివుని యొక్క పరిచయం చెప్పుతూ శివుని యొక్క రూపం జ్యోతిర్బిందు స్వరూపం నామం తదితర అంశాలను వివరించారు శాంతి సుఖం ఆనందం పవిత్రత జ్ఞానం ప్రేమ శక్తి కర్తవ్యం మానవులు నిత్యజీవితంలో ఆచరించాల్సిన విషయాలు ప్రతి వ్యక్తితో ప్రేమ అనురాగం గౌరవం మర్యాదతో ఉండాల్సిన విధానాలను తదితర విషయాలపై బికే లక్ష్మి వివరించారు ఈ కార్యక్రమంలో కే శైలజ రాధిక అనిల్ ప్రతాపరెడ్డి మల్లయాద్రి రామ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ప్రగతి మానవాళి అభివృద్ధికి గీటురాయి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

జాతీయ సైన్స్ వారోత్సవాల్లో భాగంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జెవివి నాయకులు పివి దుర్గాప్రసాద్ మానవ ప్రగతిలో సైన్స్ పాత్ర గురించి మండల పరిధిలోని బూరుగడ్డ కరక్కాయల గూడెం పాఠశాలలో విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. డార్విన్ జీవపరిణామ సిద్ధాంతాన్ని వివరించారు. మారుతున్న కాలానుగుణంగా శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులను విద్యార్థులు అవగాహన చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నలబోలు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు బొల్లం వెంకటేశ్వర్లు, ఆర్ శ్రీనివాస్ వీరస్వామి, మైసయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల అరెస్ట్ బాధాకరం

సీఐటీయూ జిల్లా నాయకులు యస్‌కె యాకూబ్

నవతెలంగాణ-గరిడేపల్లి

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ ఉద్యోగులు సీఐటీయూ టీజీయూసి ఆధ్వర్యంలో విద్యుత్ సౌధ ముందు ధర్నాకి వెళుతుంటే ఉద్యోగులను పోలీస్‌లు అక్రమ అరెస్టులు చెయ్యటం బాధాకరం అని సీఐటీయూ జిల్లా నాయకులు యస్‌కె యాకూబ్ ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లడుతూ అర్హతలు గల వారిని 307 జి ఓ ప్రకారం ఐదేళ్లు పని చేసే ఐదు ఇంక్రిమెంట్‌లు ఉన్నవారికి రెగ్యులర్ చెయ్యాలని నిబంధన ఉందని ఆర్ టీ జెన్స్ ను కాన్వార్ట్ చెయ్యటం వల్ల సంస్థకి ఎటువంటి ఆర్థిక పరమైన ఇబ్బందులు లేనప్పటికి వాళ్ళని రెగ్యులరు చెయ్యటానికి ప్రభుత్వం నిర్లక్ష్యం చెయ్యటం సరియింది కాదని కావున ప్రభుత్వం విద్యుత్ సౌధ వద్ద ధర్నా కు దిగిన ఉద్యోగులని అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేసి వారి న్యాయమైన కోర్కెలు తీర్చాలని లేని పక్షం లో ఉద్యమ మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా గుర్రం జయమ్మ

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని గానుగుబండ గ్రామానికి చెందిన గుర్రం జయమ్మను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా గురువారం నియమించారు. గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలక వీడు మండలాలకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా గుర్రం జయమ్మను రాష్ట్ర కాంగ్రెస్ నియమించింది. ఈ మేరకు హైదరాబాదులోని గాంధీభవన్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సునీతారావు చేతుల మీదుగా సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అనురాధ ఆధ్వర్యంలో గుర్రం జయమ్మకు నియామక పత్రాన్ని అందజేశారు. గుర్రం జయమ్మ గత పది సంవత్సరాలుగా గరిడేపల్లి మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా గుర్రం జయమ్మ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తం కుమార్‌రెడ్డి సహకారంతో తనకు ఈ అవకాశం దక్కిందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి రాష్ట్ర, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు, అనురాధలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

అయోడిన్, సూక్ష్మ పోషకాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-భువనగిరి



గర్భిణులకు, పిల్లలకు కౌమార దశలో ఉన్న వారికి అయోడిన్ లోపం ఆందోళన కలిగిస్తోందని వైద్య మరియు ఆరోగ్య శాఖ జిల్లా ఉప అధికారి డాక్టర్ యశోద తెలిపారు. గురువారం భువనగిరి పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో అయోడిన్ లోపము సూక్ష్మ పోషకాల ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. మనము భుజించే ఆహారంలో అయోడిన్ లేకపోవడం వలన అయోడిన్ లోపం ఏర్పడి గాయిటర్, క్రేటినిజం, థైరాయిడ్, మరియు న్యూరోమేటర్ లోపాలు మరియు గర్భిణి స్త్రీలలో తరచుగా అబార్షన్లు జరగడం. పిల్లలలో మందబుద్ధిగా ఉండుట, శరీరా పెరుగుదల లేకపోవుట, నీరసంగా ఉండుట మొదలగు వ్యాధి లక్షణాలు కలిగి ఉంటారు. ఈ అయోడిన్ లోపము మరియు రక్తహీనత నివారించుట కొరకు సూక్ష్మ పోషకాహాలు అధికంగా ఉండే ఆహార పదార్థాలు ఐన సముద్ర చేపలు, పాలు, మాంసం, గుడ్లు, అయోడైజ్డ్ ఉప్పు, పచ్చని ఆకుకూరలు, ఉసిరి, జామ, నిమ్మ వంటి విటమిన్ సి మరియు క్యాల్షియం ఐరన్ ఎక్కువగా ఉండే పెరుగు, పాలు, రాగులు వంటి ఆహార పదార్థాలను రోజూ వారి ఆహారంలో తీసుకోవాలని తెలియజేశారు. డాక్టర్ కావాలి రామకృష్ణ జిల్లా వ్యాధి నిరోధక టీకా అధికారి గారు మాట్లాడుతూ "మె ప్లేట్ ఫర్ ది డే" సిఫార్స్ మేరకు ఎనమిది రకాల స్థూల పోషకాలు మరియు సూక్ష్మ పోషకాలు అధికంగా లభించే కూరగాయలు, పండ్లు, పచ్చని ఆకుకూరలు, వేర్లు, దుంపలు, తృణధాన్యాలు మరియు చిరుధాన్యాలు కలిగే ఆహార పదార్థాలను రోజువారి ఆహారంలో తీసుకోవాలి. వాటితో పాటు పప్పులు, మాంసపు ఆహారాలు, గుడ్లు, గింజలు, నూనె గింజలు మరియు పాలు పెరుగుతో సమ్మృతమై ఉండాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి వి అంజయ్య, ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ కో ఆర్డినేటర్ ప్రవీణ్, డాక్టర్ అనూష ట్రైనర్, కుంభం రాజీవ్, కృష్ణ మరియు మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు పాల్గొన్నారు.

నిక్షయ్ శివిర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



- జిల్లా వైద్యాధికారి కోటాచలం

నవతెలంగాణ-గరిడేపల్లి

జిల్లాలో అమలు చేస్తున్న నిక్షయ్ శివిర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి కోటాచలం కోరారు. మండలంలోని గార కుంట తండా గ్రామంలో నిర్వహిస్తున్న నిక్షయ్ శివిర్ కార్యక్రమాన్ని ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు వారాల నుంచి దగ్గు, జ్వరం, బరువు తగ్గిపోవడం, రాత్రిపూట జ్వరంతో కూడిన చెమట పట్టడం, దగ్గినప్పుడు రక్తం పడటం, దగ్గు, ఆయాసం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని పరీక్షలు చేయించుకోవాలని కోరారు. దీనిలో భాగంగా 51 మందికి తెమడ పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు. 13 మందిని ఎక్స్ రే కోసం హుజూర్నగర్ లోని ఏరియా హాస్పిటల్ కి రిఫర్ చేయడం జరిగిందని తెలిపారు. వీటితో పాటు హెచ్ఐవి టెస్టులు కూడా నిర్వహించడం జరిగిందన్నారు ప్రతి ఒక్కరికి బిపి షుగర్ పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్యాధికారి కోటాచలం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీనిలో భాగంగా వార్డు, ఫార్మసీ, ఓపి విభాగాలను ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని ఆదేశించారు. అనంతరం గారకుంటతండా గ్రామానికి తరలి వెళ్లారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ నరేష్, ఎస్ ఓ వీరయ్య, టిబి నోడల్ సూపర్వైజర్ అంజయ్య గౌడ్, ఎం ఎల్ హెచ్ పి లు అశోక్, సాయి, ఎంపీ హెచ్ ఏ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ ఉపేందర్, గ్రామ కార్యదర్శి మమత, ఏఎన్ఎంలు విజయ, కవిత, ఐ సి టి సి కౌన్సిలర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను విస్మరించిన ప్రభుత్వం

నవతెలంగాణ- అర్వపల్లి



ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం అన్నారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ కమిటీ సమావేశం వజ్జ సైదులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ పేద ప్రజలను మోసం చేస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. రుణమాఫీని రైతులందరికీ అమలు చేయలేదని రెండుసార్లు అందించిన రైతు భరోసా నేటికీ ఎకరం రైతులకు కూడా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్సారెస్పీ కాలువలు సక్రమంగా లేకపోవడంతో వచ్చే నీరు కాస్త రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించకపోతే ప్రజా ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వజ్జ శ్రీను మండల కమిటీ సభ్యులు శివ వెంకన్న కొమ్ము విజయ్ వచ్చే సైదులు మద్ది రాజయ్య నిమ్మనకోటి అబ్బులు మచ్చ నర్సయ్య సంపతి వెంకన్న శేఖర్ కృష్ణయ్య పాల్గొన్నారు

స్వర్ణగిరి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-భువనగిరి

స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రెండవ రోజు ధ్వజారోహణం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి, శ్రీ రంగం దివ్య దేశం నుండి ఆలయ ప్రథమ ఆచార్య పురుషులు శ్రీ పరశర లక్ష్మి నృసింహ భట్టర్ స్వామి వారు శ్రీ రంగనాథ స్వామి వారి శేష వస్త్రం, మాల, అభయహస్తం తీసుకొని వచ్చి స్వర్ణగిరి దేవస్థానమ్ వ్యవస్థపాక ధర్మకర్త శ్రీ మానేపల్లి రామారావు దంపతులకు మానేపల్లి మురళీకృష్ణ దంపతులకు అందచేశారు. తదనంతరం వారి సమక్షంలో గరుడ పటమును శాస్త్రోక్తంగా ధ్వజ స్థంభం వద్ద ఎగురవేశారు.

మహాకుంభ సంప్రోక్షణకు సీఎంకు ఆహ్వానం



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న సువర్ణ దివ్య విమాన రాజగోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవం లో భాగంగా 23వ తేదీన జరిగే ఉత్సవానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రిక ను సీఎం రేవంత్ రెడ్డి కి గురువారం జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్,దేవస్థానం అర్చకులు పాల్గొన్నారు

'ఉత్తమ్ దంపతులపై అనుచిత వ్యాఖ్యలను సహించేది లేదు'

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ బీసీ నాయకులను మోసం చేశారంటూ పొడుగు హుస్సేన్ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్‌పై కాంగ్రెస్ బీసీ నాయకులు అతనిపై ధ్వజమెత్తారు. గురువారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కోదాడను కంటికి రెప్పలా కాపాడుకుంటూ అభివృద్ధి కార్యక్రమాల్లో కోదాడను అగ్రగామిగా నిలుపుట కొరకు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. అలాంటి వారిపై కొంతమంది సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తూ, వారి మనోభావాలను దెబ్బతీస్తే కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులమే వారికి తగిన బుద్ధి చెబుదామని అన్నారు. కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల్లో బిసి ఎస్సి, ఎస్టీ మైనార్టీలకు సముచిత స్థానం ఉందంటే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గార్ల చొరవ కాదా అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు కందుల కోటేశ్వరావు, ఈదుల కృష్ణయ్య, ఒంటి పులి వెంకటేష్,పార సీతయ్య, కట్టెబోయిన శ్రీనివాస్ రావు, సుందరి వెంకటేశ్వర్లు, డేగ కొండయ్య, సైదిబాబు, పిండం వెంకటేశ్వర్లు, గుండెలు సూర్యనారాయణ, తిప్పిసేటి రాజు, డైరెక్టర్ సూర్యం, సత్యనారాయణ, షరీఫ్, నాగిరెడ్డి,కోటయ్యముత్తినేని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సినిమా రంగంలో కోదాడ వాసుల ప్రతిభ

నవ తెలంగాణ-కోదాడ టౌన్

సందేశాత్మక చిత్రాలతో కోదాడ వాసులు సినీ రంగంలో రాణించడం అభినందనీయమని అజగవా ఆర్ట్స్ బ్యానర్ పై నిర్మించిన "నేనెక్కడున్న" సినిమా డైరెక్టర్ కోదాడ పట్టణానికి చెందిన మాధవ్‌ను కోదాడను పట్టణ ప్రముఖులు అభినందించారు. గురువారం పట్టణంలోని రాయల్ బేకరీలో సినిమా యూనిట్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. మాధవ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం జర్నలిజం, సామాజిక కోణంలో నేనెక్కడున్న అనే చిత్రాన్ని హిందీ, తెలుగులో నిర్మించినట్లుగా తెలిపారు. ఈ చిత్రానికి నిర్మాత మారుతి శాంప్రసాద్ రెడ్డి వ్యవహరిస్తున్నారని, హీరో మిమో చక్రవర్తి, హీరోయిన్ శశాచత్రి, ప్రముఖనటులు బ్రహ్మానందం, పోసాని కృష్ణమురళి, తనికెళ్ల భరణి, షియాజ్ సిండే, మహేష్ ముంజేకర్‌లు ఉన్నట్లుగా తెలిపారు. రాబోవు చిత్రాలు కోదాడ పట్టణంతో పాటు వివిధ మండలాలలో ప్రతిభ ఉన్న కళాకారులను ప్రోత్సహిస్తానని వారికి తప్పనిసరిగా సినిమాలో అవకాశాలు ఇస్తానని తెలిపారు. ఈనెల 28న ప్రేక్షకులకు ముందు రాబోతున్న చిత్రాన్ని ఆదరించాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో ఓ పిట్ట కథ డైరెక్టర్ చందు ముండేటి ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | ఫిబ్రవరి 21, 2025 | www.navatelangana.com

ఎల్ఐసీలో నియామకాలు జరపాలని సమ్మె



నవతెలంగాణ-క్లాక్‌టవర్

ఎల్ఐసీలో క్లాస్ 3,4 కేడర్లలో నియామకాలు జరపాలని ఏఐఐఈఏ సంఘానికి గుర్తింపు కోసం 1996లో నియామకమైన సిబ్బందికి ఓల్డ్ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెలో ఐసీఈయూ కార్యదర్శి జీ. నవీన్‌దాస్, అధ్యక్షులు కే.వెంకన్న, సభ్యులు కృష్ణయ్య, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, గంగయ్య, యాదగిరి,మల్లేశం, సత్యనారాయణ, వెంకటేశం, విమల్ హృదయ్, సుధాకర్, వెంకటయ్య రవీందర్, సందీప్, నర్సింహ్మా పాల్గొన్నారు.

రిపోర్టర్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సాయం

నవతెలంగాణ-రామన్నపేట



ఇటీవల గుండె పోటుతో ప్రజా పక్షం రిపోర్టర్ గౌస్ భాయ్ మృతి చెందడంతో ఆయన కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్ల వెంకటరెడ్డి, ఉజ్జిని రత్నాకర్ రావు రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్, నాయకులు శివరాత్రి సమ్మయ్య, గంగాపురం వెంకటయ్య, రచ్చ యాదగిరి, కళ్ళెం యాదగిరి, చారి, పల్లె మల్లేష్, ఊట్కూరి కృష్ణ, కొండ వీరస్వామి తదితరులు ఉన్నారు.

రూ.25 లక్షల అపహరణ కేసు ఛేదింపు

- మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ థార్‌గ్యాంగ్ లీడర్ మహమ్మద్ అస్రఫ్ ఖాన్ అరెస్ట్
- మరో ముగ్గురు పరారీ
- మహమ్మద్ అస్రఫ్ ఖాన్ పై దేశవ్యాప్తంగా పలు దొంగతనాల కేసులు
- నిందితుడు నుండి 25 లక్షల నగదు , కారు స్వాధీనం




నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రయివేట్ ట్రావెల్ బస్ లో నుంచి ఈనెల 9న రూ.25 లక్షలు సినీ పక్కిలో దొంగలించి పారిపోయిన థార్ గ్యాంగ్ చెందిన మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ మహమ్మద్ అస్రఫ్ ఖాన్ ను నల్లగొండ జిల్లా ప్రత్యేక బృందాలు అరెస్టు చేసి, నగదును రికవరీ చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.. ఈనెల 9న చెన్నై నుంచి హైదరాబాద్ వెళ్లే శ్యామ్ సర్దార్ ట్రావెలింగ్ బస్సులో ప్రయాణిస్తున్న నెల్లూరుకు చెందిన బోయిన వెంకటేశ్వర్లు హైదరాబాద్‌లోని మౌరీ టెక్ సంస్థ యజమాని దామోదర్ రెడ్డి కు సంబంధించి వ్యవసాయ భూమిని అమ్మగా వచ్చిన రూ.25 లక్షలను హైదరాబాద్ తీసుకెళ్తున్నాడు. ఈ బస్ నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పూజిత హోటల్ వద్ద ఉదయం 9 గంటలకు అల్పాహారం కోసం ఆగింది. వెంకటేశ్వర్లు బస్సునుండి కిందికి దిగి మూత్ర విసర్జన చేసి వచ్చే సరికి తన బ్యాగులో ఉన్న రూ.25 లక్షలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలిచారని నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన సిఐ ఆధ్వర్యంలో నాలుగు బృందాలు సిసియస్ నల్గొండ రెండు బృందాలను ఏర్పాటు చేసి పూజిత హోటల్ నందు సీసీ కెమెరాలు పరిశీలించారు. ఒక మారుతి సుజుకి ఫ్రాంక్స్ వెహికల్ లో నలుగురు వ్యక్తులు వచ్చి ఒక వ్యక్తి బస్సులోకి ఎక్కి బ్యాగును తీసుకొని కిందికి వచ్చి కారులో హైదరాబాదు వైపు వెళ్తున్నట్టుగా గుర్తించారు. .ఈ సీసీ కెమెరాలు ఆధారంగా నలుగురు వ్యక్తుల ఫోటోలని నిందితుల ను గుర్తించారు . నిందితుల ఫొటోలను.అన్ని క్రైమ్ టీంలకు పంపగా పాత నేరస్థుల ఫొటోలతో సరి పోల్చారు. వీరు మధ్యప్రదేశ్ చెందిన థార్ గ్యాంగ్‌గా సిసియస్ పోలీస్ లు గుర్తించారు. సిసియస్ సీఐ జితేందర్ రెడ్డి యస్. ఐ వెంకట్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధనగిరి, రబ్బాని, పుష్పగిరి, సత్యనారాయణలతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి మధ్యప్రదేశ్ లోని థార్ జిల్లాలో మనవార్ పోలీసు స్టేషన్ పరిధిలో ఒక ప్రధాన నిందితుడు మధ్యప్రదేశ్‌కు చెందిన మహమ్మద్ అస్రఫ్ ఖాన్‌ను అరెస్టు చేశారు. ముగ్గురు లైబ్ ఖాన్, అక్రమ్ ఖాన్ ,మహబుబ్ ఖాన్ పరారీలో ఉన్నారు. మహమ్మద్ అస్రఫ్ ఖాన్‌ను వద్ద నుండి 25 లక్షలు, ఒక కారు, స్వాధీనం చేసుకొని అక్కడి కోర్టులో ప్రొడ్యూస్ చేశారు. గురువారం నా ర్కట్ పల్లి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి విచారించారు. గతంలో నిందితుడు అస్రఫ్ పై పూణే (మహారాష్ట్ర) , ఇండోర్ జిల్లాలోని సిమ్రోల్ పోలీస్ స్టేషన్‌లో దొంగతనానికి సంబంధించిన నేరాలు , మనవార్ పోలీస్ స్టేషన్‌లో దాడికి సంబంధించిన నేరాలు నమోదయ్యాయి. సుళ్ళూరు పేట,నెల్లూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కేసులు నమోదు అయ్యాయి.ఇంకా పరారి లో ఉన్న ముగ్గురు నిందితులను త్వరలో పట్టుకుంటామని వెల్లడించారు. ఈ కేసును నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో ఛేదించిన సిసియస్ సిఐ జితేందర్ రెడ్డి,నార్కట్ పల్లి సిఐ నాగరాజు,యస్.ఐలు క్రాంతి కుమార్, వెంకట్ రెడ్డి సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధనగిరి, రబ్బాని, పుష్పగిరి, కానిస్టేబుల్ సత్యనారాయణ గార్లను జిల్లా ఎస్పి అభినందిచి రివార్డ్ ప్రకటించారు.

బై... బై... లింగన్న

- మళ్ళీ రెండేళ్లకు నీ చెంతకు వస్తాం
- ముగిసిన పెద్దగట్టు జాతర
- 20 లక్షలకు పైగా భక్తుల సందర్శన
- మకరతోరణం సూర్యాపేటకు తరలింపు
- పెరిగిన హుండీ ఆదాయం
- రూ. 31 లక్షల 29 వేల 686



నవతెలంగాణ-చివ్వెంల

పెద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి జాతర ఐదు రోజుల పాటు భక్తులతో నిండిపోయి ఆదివారం మొదలై గురువారంతో ముగిసింది. ఐదు రోజుల పాటు 20 లక్షలకు పైగా భక్తులు లింగన్నను దర్శించుకున్నారు. ఎగ్జిబిషన్ చిరు దుకాణాలు ఎక్కువగా వ్యాపారం జరగడంతో వ్యాపారులు ఆనందం వ్యక్తం చేశారు. లింగమంతుల స్వామి ఆలయానికి అలంకరించిన మకర తోరణాన్ని బేరీల చప్పుడుతో సూర్యాపేటలోని గొల్ల బజార్‌కి సంప్రదాయబద్ధంగా తరలించారు. దీంతో జాతర ముగిసింది. జాతర ముగియడంతో కొంతమంది వ్యాపారులు తమ సామాగ్రిని సర్దుకుని సొంత గ్రామాలకు బయలుదేరారు.

20 లక్షలకు పైగా భక్తులు హాజరు

గతంలో ఎన్నడలేని విధంగా కనివిని ఎరుగని రీతిలో భక్తులు లింగమంతుల స్వామి చౌడమ్మలను దర్శించుకున్నారు. సుమారు 20 లక్షలకు పైగా భక్తులు హాజరయ్యారని అధికారులు వెల్లడించారు. మొదటి రోజు ఆదివారం 3 లక్షల పైగా భక్తుల హాజరవగా సోమవారం సుమారు 8 లక్షల మంది దర్శించుకున్నారు. మంగళవారం బుధవారం గురువారం భారీ ఎత్తున 9 లక్షల పైగా భక్తులు హాజరై తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఉమ్మడి నల్లగొండ ఖమ్మం వరంగల్ రంగారెడ్డి మహబూబ్నగర్ జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణ, గుంటూరు, కర్నూల్ జిల్లాల నుంచే కాకుండా పక్క రాష్ట్రాలైన ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సా నుంచి భక్తులు హాజరయ్యారు.

ఆనందోత్సవాల మధ్య మకరతోరణం తరలింపు

సంప్రదాయం ప్రకారం జాతర ప్రారంభానికి ముందు లింగమంతుల స్వామి ఆలయ ద్వారానికి అమర్చిన మకర తోరణాన్ని యాదవ కుల పెద్దలు పెద్దగట్టు ధర్మకర్తల మండలి సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి సూర్యాపేట పట్టణంలోని గొల్ల బజార్‌కు ఆనందోత్సవాల మధ్య భేరీల చప్పుడుతో తరలించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మేకను బలిచ్చి మొగ్గురు తీర్చుకున్నారు. యాదవ కుల పెద్దలు సహపంక్తి భోజనం చేశారు అనంతరం మకర తోరణం ఓ లింగా... ఓ లింగా నామస్మరణతో సూర్యాపేటకు తరలించారు.

పెరిగిన పెద్దగట్టు లింగన్న ఆదాయం

ఐదు రోజులపాటు అత్యంత వైభవోపేతంగా జరిగిన పెద్దగట్టు లింగమంతుల స్వామి చౌడమ్మలను దర్శించుకున్న భక్తులు చెల్లించిన మొక్కుల ద్వారా ఈ ఏడాది ఆదాయం స్వల్పంగానే పెరిగింది. జాతర ప్రారంభానికి ముందు నుంచే భక్తులు వేల సంఖ్యలో స్వామిని దర్శించుకున్నప్పటికీ ఆదాయం మాత్రం స్వల్పంగా పెరిగింది. హుండీలో వేసిన బంగారం వెండి నగలు మొత్తం కలిపి రూ.31 లక్షల 29 వేల 686 వచ్చినట్లు దేవదాయ శాఖ అధికారులు వెల్లడించారు. కొంతమంది భక్తులు ఉత్తరాలు రాసి తమ కోరికలను తీర్చాలని కోరారు మరి కొంతమంది ముడుపుల ద్వారా మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దగట్టు ఆలయ చైర్మెన్ పోలెబోయిన నరసయ్యయాదవ్, ధర్మకర్తల మండలి సభ్యులు, దేవదాయ శాఖ సహాయ కమిషనర్ సుమతి, తహసీల్దార్ కృష్ణయ్య, కళాశిక కుశలయ్య, దేవాదాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ ఆకర్ష్ షురూ..!

- ముందుగానే ప్రచురించిన నవతెలంగాణ
- కొత్త కమిటీలతో ఒరవడిన కొత్తధనం
- స్థానిక ఎన్నికలే టార్గెట్‌గా పావులు కదుపుతున్న హస్తం శ్రేణులు
- అవకాశ వాదులకే ఎమ్మెల్యే ప్రాధాన్యతనిస్తున్నాడని అసమ్మతి నేతల వాదన

నవతెలంగాణ-మోటకొండూరు

మండల కేంద్రంలో ఈ సారి కాంగ్రెస్ అధిష్టానం ఆచి తూచి అడుగులు వేస్తూ భారీ స్కెచ్ వేసింది. అందులో భాగంగానే ఆపరేషన్ ఆకర్ష్ మొదలు పెట్టింది. ఈ నెల 3న నవతెలంగాణలో 'స్థానిక ఎన్నికల సమరానికిసై' అనే శీర్షికలో అంతర్గతంగా అధిష్టానంతో సంప్రదింపులు చర్చలు జరుపుతున్నట్లు విశ్వాసనీయ సమాచారంతో ఊహించి రాసినట్లె కాంగ్రెస్ పార్టీలో చేరికలు ప్రారంభించారు. అసమ్మతి నేతల తల నొప్పి ఎలాగైనా దించుకోవాలనే వ్యూహంతో ముందుకు అడుగులు వేస్తుంది రాబోయే స్థానిక ఎన్నికలే లక్ష్యంగా చేసుకుని పావులు కదుపుతున్నారు. మండల కేంద్రంలో కొత్త కమిటీలు వేసి కొత్త దనానికి శ్రీకారం చుడుతున్నారు

అసమ్మతి నేతల వాదన..

10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా.. తాము జెండాలు మోసామని ఆవేదన వ్యక్తం చేస్తూ.. ఇటీవల అసమ్మతి నేతలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సభ విజయవంతం కావడంతో అధిష్టానానికి పిర్యాదులు వెళ్లడమే కాదు పలు మీడియాలో ప్రచారం కూడా బాగానే జరిగింది. అసమ్మతి నేతల్లో జోష్ పెరిగినట్లయిందని తంద్రి పాత్ర పోషించాల్సిన



స్థానిక ఎమ్మెల్యేనే అవకాశం కోసం ఎలక్షన్ల ముందు బీఆర్ఎస్ నుండి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని వాపోతున్నారు. బంధు ప్రీతికే ప్రాధాన్యత ఇవ్వడం అసమ్మతి నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. తమకు పులిస్టాప్ పెట్టాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే ఆలోచనతో ఉన్నారని మండలంలో మెజార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యేపై నిరాశ నిస్పృహలతో ఉన్నట్టు తెలుస్తోంది. పార్టీ కోసం మాత్రమే పని చేస్తామని అవకాశవాద రాజకీయాలు సహించబోమని పార్టీ కార్యకర్తలను గ్రామ గ్రామాన చైతన్య వంతులను చేసి స్థానిక ఎన్నికల వెట్కపు దృష్టి పెట్టి విజయఢంకా మోగించి పార్టీ అధిష్టానానికి కానుకగా ఇస్తామని తెలుపుతున్నారు. పార్టీ కోసం అహర్నిశలు ఎవరు కృషి చేశారో అందరికీ తెలుసునని ఆ దిశగా మా అడుగులు ఉంటాయని నవతెలంగాణతో పంచుకున్నారు.

కొత్త కమిటీలతో ముందుకు సాగుతూ..

మండలంలో గ్రామ శాఖలను నియమిస్తూ పార్టీని గాడిలో పెట్టే పనిలో పడ్డారు. అసమ్మతి నేతలకు చెక్ పెట్టాలనే ఆలోచనతో అందర్నీ కలుపుకు పోయే నాయకుణ్ణి వెతికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి కూడా అప్పజెప్పడంతో కొంత మంది అసమ్మతి నేతలు జీర్ణించుకోలేక మల్ల గుళ్ళాలు పడుతున్నారు. ఇక చేరికలు సైతం జోరందుకున్నాయి. కొంత మంది పార్టీ లో చేరారు ముఖ్య నేతలు ఇంకా కొంత మందిని చేర్చుకునే అవకాశాలు త్వరలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. స్థానిక ఎన్నికలే టార్గెట్ గా ఇటు అసమ్మతి నేతలు దృష్టి పెట్టగా కొత్త గా మండలానికి బాధ్యుణ్ణి అధిష్టానం నియమించినప్పటికీ అసమ్మతి నేతల్లో అలక మాత్రం తొలగలేదు ఇలాగే ఉంటే స్థానిక ఎన్నికల పై ప్రభావం పడే అవకాశాలు లేకపోలేదు ఇది ఎటు వైపు దారి తీస్తుందో ఏ మేరకు హస్తం పార్టీ ప్రణాళికలు పలిస్తాయో వేచి చూడాలి.

పగిళ్ల వెంకట్‌రెడ్డి నేత్రదానానికి కుటుంబ అంగీకారం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



మండలంలోని ధర్మోజీగూడెం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్టీసి డ్రైవర్ పగిళ్ల వెంకట్‌రెడ్డి(68) ఈ నెల19న మృతిచెందగా.. మృతుని భార్య పగిళ్ల శశిరేఖ కుమార్తెలు కవిత రఘురెడ్డి, కల్పనమల్లారెడ్డి, కరుణరాకేష్‌రెడ్డి, దీప్తిభాస్కర్ రెడ్డిలతో సంప్రదించినేత్రదాన ప్రాముఖ్యతను వివరించడంతో వీరు తమ కుటుంబపెద్ద వెంకట్‌రెడ్డి నేత్రదానానికి అంగీకరించారు. నల్లగొండ లయన్స్ క్లబ్ ఐ డొనేషన్ సెంటర్‌కు చెందిన కౌన్సిలర్ చంద్రశేఖర్ చిరునోముల సహకారంతో టెక్నీషియన్ జానీ ధర్మోజీగూడెంకు చేరుకొని ఇంటి వద్దనే నేత్రాలను సేకరించారు. కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోముల నేత్రదానం పై మరింత సమాచారం కొరకు తమ నెంబర్ 9948143299 నందు సంప్రదించవచ్చని కోరారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా క్రీడాకారులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈనెల 20 నుండి 23 వరకు వికారాబాద్ పట్టణంలో జరుగు 34వ రాష్ట్ర కబడి పోటీలకు యాదాద్రి భువనగిరి, సబ్ జూనియర్ బాల బాలికల జట్లు ఆలేరు నుండి వికారాబాద్‌కు గురువారం తరలి వెళ్లారు. క్రీడాకారులకు స్థానిక ఎస్సై రజనీకర్ ఆధ్వర్యంలో ఆలేరు ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం వద్ద క్రీడాకారులకు వీడ్కోలు చెప్పారు. క్రీడాకారులకు దుస్తులు పులేపాక అశోక్, రవాణా ఖర్చులు సైదాపురం కు చెందిన కనుకుల సిద్ధారెడ్డి అందజేశారు. దాతలకు, అతిథులకు, క్రీడాకారులకు కోచ్ మేనేజర్లకు, జిల్లా కబడి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య , కోశాధికారి గంధమాల కుమార్ గారుఅభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ మాదాని జోసఫ్, కబడ్డీ అసోసియేషన్ సహాయ కార్యదర్శి చిందం విజయ్, పూల చంద్రకుమార్, యాట సందీప్, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు అనీఫ్, పిడి వరలక్ష్మి, బాలికల కోచ్ సాత్విక, మాజీ ఎంపిటిసి ఆనంద్, బలరాం ,ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

చండూరు మండల కార్యదర్శికి పితృవియోగం

నవతెలంగాణ-చండూరు



సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్‌కి గురువారం పితృవియోగం జరిగింది. తన తండ్రి జెర్రిపోతుల బిక్షమయ్యగౌడ్(70) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం సాయంత్రం మృతి చెందాడు. ఇటీవల ఒక కుమారుడు అనారోగ్యంతో మృతి చెందాడు. బిక్షమయ్య పట్ల పలువురు నాయకులు సంతాపం తెలిపారు.

ఎల్లమ్మ మృతికి దైద రవీందర్ సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్



కట్టంగూరు మండలం అయిటి పాముల గ్రామానికి చెందిన పొట్టపాక ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్‌లి రెడ్డి, కట్టంగూరు మండల అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటిపాముల పాపయ్య, జిల్లా నాగరాజు, అనంతుల బన్నీ, వెంకన్న, పల్లె జానీ, ఈశ్వర్, జగదీష్ ఉన్నారు.

అసమానతలపై అధ్యయనం చేయాలి

నవతెలంగాణ-నకిరేకల్

ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో అసమానతలు అన్యాయాలు కొనసాగుతున్నాయని, పీడిత ప్రజలు అనుభవిస్తున్న కష్టాలు అన్యాయాలు అసమానతలను విద్యార్థులు లోతుగా అధ్యయనం చేయాలని నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం నిర్వహించిన ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. అనాదిగా మన దేశంలో అణగారిన వర్గాలు ఎదర్కొంటున్న పేదరికం, వలసలు, అవిద్య, నిరుద్యోగం, వివక్ష వంటి సమస్యలు ప్రజా చైతన్యంతోనే రూపుమారగలవని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.హరిత, అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాసాచారి, శంకర్, సతీశ్, శివశంకర్, శ్రీను,ఉపేందర్, నర్సింహాచారి పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఎమ్మెల్యే వీరేశం ఆశీర్వాదం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణానికి చెందిన సద్వా వెంకటేశ్వర్లు కుమారుడి వివాహానికి, నకిరేకల్ పట్టణానికి చెందిన గుజ్జంటి రామకృష్ణ కుమార్తె వివాహానికి, కట్టంగూర్ మండలం చెర్వుఅన్నారం గ్రామానికి చెందిన మాతంగి రాములు కుమారుడి వివాహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా నల్గొండ పట్టణంలోని బండారు గార్డెన్స్ లో జరిగిన కూనల వెంకటసుబ్బరావు కుమారుడి వివాహ రిసెప్షన్ కి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

బోధనా సామగ్రి అందజేత

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలోని భవిత కేంద్రంకు ఐక్య ఫౌండేషన్ హైదరాబాద్ వారి సహకారంతో రూ.50వేల విలువగల టిఎల్ఎం పరికరాలను ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ,పెన్నులు అందజేశారు..ఈ సందర్భంగా మండల విద్యాధికారి పానుగోతు సైదా నాయక్ మాట్లాడుతూ టి ఎల్ ఎం ద్వారా విద్యార్థులకు బోధన అభ్యాసన కార్యక్రమాలు నిర్వహించి పిల్లల మానసిక సామర్థ్యాలు పెంచే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు చిలకరాజు శ్రీనివాస్ , ఐక్య ఫౌండేషన్ సభ్యులు అఖిల్ రెడ్డి, భరత్ చంద్ర గౌడ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి సత్తయ్య , ఐఆర్పి ఆవుల గీత పాల్గొన్నారు.

కృష్ణుడిని అభినందించిన ఎమ్మెల్యే వీరేశం



నవతెలంగాణ-నకిరేకల్

జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన నకిరేకల్ పట్టణం లోని ఎవిఎం పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న జటావత్ కృష్ణుడిని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగయ్య, ఫిజికల్ డైరెక్టర్ నిమ్మల శంకర్ గౌడ్, ప్రిన్సిపల్ స్వప్న శ్రీకాంత్ రెడ్డి, జితేందర్ రెడ్డి, ఉపేందర్, ఎంఆర్ సీ సిబ్బంది శ్యామ్, సురేష్, రవి పాల్గొన్నారు.



పల్లె దవాఖాన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- పంచాయతీ రాజ్ డీఈ శ్రీనివాస్

నవతెలంగాణ రామన్నపేట

ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలిస్తే సహించేది లేదని, కచ్చితంగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాస్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద నిర్మిస్తున్న పల్లె దవఖాన భవన నిర్మాణ పనులలో నాణ్యతలేని ఇసుకను వాడుతున్నారన్న సమాచారంతో గురువారం పిఆర్ ఏ ఈ గాలయతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి ఉపయోగించే మెటీరియల్ ఆయన నిశ్చితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్డింగ్ స్లాబ్ కు నామ్స్ ప్రకారం ఐరెన్, సిమెంట్, నాణ్యమైన ఇసుకను తప్పక వాడాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇసుకలో నాణ్యత లేదని సమాచారం రావడంతో పనులను పరిశీలించడం చేశామన్నారు. అధికారుల పర్యవేక్షణలోనే స్లాబ్ నిర్మాణ పనులను నిర్వహించాలని ఆయన కాంట్రాక్టర్‌కు సూచించారు.

భూభారతితో.. సమస్యలకు పరిష్కారం దొరికేనా

- జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో వేలాది దరఖాస్తులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



జిల్లా వ్యాప్తంగా ఏండ్ల తరబడి రైతులు ఎదురుచూస్తున్న భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని రైతులంతా ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టం వచ్చేసింది. గవర్నర్ ఆమోదంతో చట్టబద్ధత లభించింది. భూ భారతి రావడంతో తమ సమస్యలకు పరిష్కారం లభించనుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రైతులు వివిధ వర్గాల ప్రజలు భూ సమస్యలు పరిష్కారం కాక పోవటంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాలలో ఘర్షణలు నెలకొని కేసులు పెట్టుకుంటున్నారు. ధరణిలో జరిగిన పొరపాట్ల కారణంగా రైతులు సంవత్సరాల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్న నేటి వరకు పరిష్కారం లభించలేదు. ఫలితంగా అనేక ప్రాంతాల్లో చిన్న పెద్ద రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రజలకు ధరణి స్థానంలో నూతన పద్ధతి ప్రవేశపెడతామని, రైతుల సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిపోయింది. ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి ప్రవేశపెట్టడం జరిగింది. దీనికి సంబంధించిన విధి విధానాలతో ఫిబ్రవరి మాసం నుండి బహుభారతి అమల్లోకి రానుందని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఎంతో కాలంగా రైతులు పడుతున్న ఇబ్బందులు తొలగిపోనున్నాయని రైతులు భావిస్తున్నారు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాపితంగా 59 మండలాల్లో భూములకు సంబంధించినవేలాది దరఖాస్తులు తాహసీల్దార్‌ల వద్ద పెండింగులో ఉన్నాయి. అదేవిధంగా ఆర్డీవోల వద్ద కలెక్టర్ వద్ద కూడా భూములకు సంబంధించిన దరఖాస్తులు పెండింగ్‌ల ఉన్నాయి. నూతనంగా వచ్చిన భూ భారతి చట్టం ద్వారా పెండింగ్ దరఖాస్తులకు పరిష్కారం లభించునుంది. రైతులు కొంతమంది మామూలు కాగితాల ద్వారా క్రయవిక్రయాలు చేసిన భూములు కొన్ని ఉండగా మరికొంతమంది స్టాంప్ పేపర్ల ద్వారా కొనుగోలు చేసిన భూములు కూడా ఉన్నాయి. భూములు విక్రయించినవారు సాదా దస్తావేజులపై మరియు స్టాంప్ పేపర్ల పై కొనుగోలుదారులకు అమ్మినట్లు వ్రాసి ఇచ్చినప్పటికీ పట్టా పాస్ పుస్తకాలలో మారలేదు పట్టా పాస్ పుస్తకాలలో అమ్మిన వారిపైనే రెవెన్యూ రికార్డులలో ఉండటం మూలంగా అనేక సమస్యలు తలెత్తుతున్నాయి అమ్మిన వారి వారసులు తనకు తెలియకుండా భూములను విక్రయించినరని ఆ విక్రయాలు చెల్లవని తిరగబడుతున్నారు కేసులు పెడుతున్నారు. దీంతో కొనుగోలుదారులు ఆందోళనకు గురవుతున్నారు. వీటన్నిటికీ భూభారతి ద్వారా పరిష్కారం లభించనుందని రైతులు ఆశతో ఎదురుచూస్తున్నారు ఉన్నత స్థాయి రెవెన్యూ అధికారులు అర్జీలను తీసుకొని గ్రామాలకు వెళ్లి విక్రయదారులను కొనుగోలుదారులను విచారిస్తేనే ఈ సమస్యకు పరిష్కారం లభించనుంది ఆర్డీవో స్థాయి అధికారులు విచారణ అధికారిగా నియమించి వాస్తవాలను పరిగణలోకి తీసుకొని మార్పులు చేర్పులు చేయాల్సి ఉంది. పటిష్టమైనటువంటి విధివిధానాలను రూపొందించి తిరిగి మరల ఏ విధమైనటువంటి వివాదాలకు తావు లేకుండా విచారణ జరిపి కొనుగోలుదారులకు న్యాయం చేయాల్సిన పరిస్థితి ఉంది. చట్టంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పైనే ఉంది.

రేపు కృషి ఐటీఐలో మెగా జాబ్‌మేళా

నవతెలంగాణ-భువనగిరి

నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థ మరియు కృషి ఐటిఐ పారామెడికల్ ఇనిస్టిట్యూట్ భువనగిరి వారి ఆధ్వర్యంలో రేపు (22న శనివారం) మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని కృషి ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుండి 30 సంవత్సరాల వయసు వరకు ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించబడుతుందన్నారు. నిర్మాణ సంస్థ ఆర్గనైజర్ సంపత్ మాట్లాడుతూ విద్యార్హతలు టెన్త్ లేదా ఇంటర్ లేదా డిగ్రీ లేదా పీజీ, బిటెక్, ఐటిఐ విద్యార్థులు అర్హులు కావున ఈ సదవకాశాన్ని వినియోగించుకొని మీ భవిష్యత్తును తీర్చిదిద్దుకోగలరన్నారు. తీసుకురావలసిన ధ్రువపత్రాలు (జిరాక్స్) ఎస్ఎస్సి మెమో ఇంటర్ మెమో బిటెక్ మెమో పిజి మెమో ఐటిఐ మెమో రెండు పాస్ ఫోటో సైజ్ ఫోటోలు ఆధార్ కార్డ్ రెజ్యూమ్ తీసుకు రాగలరు .ఫార్మా బ్యాంకింగ్ బిపిఓ ఆటోమొబైల్స్ ఎలక్ట్రానిక్ సంబంధించిన సంస్థలు పాల్గొంటున్నాయి. సంప్రదించాల్సిన నెంబర్లు కృషి ఐటిఐ పారామెడికల్ ఇనిస్టిట్యూట్ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ సెల్ 9246969401, ప్లేస్మెంట్ ఆఫీసర్లు రమేష్ 9948556767, యాకుబ్ బాబా 8247825208, శ్రావణ్ రెడ్డి 9948607537 కాల్ చేసి మీ యొక్క సందేహాలను నివృత్తి చేసుకొనగలరు.

జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా నూతన ఎక్సైజ్ సూపర్డెంట్‌గా బాధ్యతలు చేపట్టిన విష్ణుమూర్తికి తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పుష్పగుచ్చం అందజేసి శాలువతో ఘనంగా గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో గీతా కార్మికుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని, నందనంలో తాటి ఈత ఉత్పత్తుల నీరా పరిశ్రమల కేంద్రాన్ని సత్వరమే ప్రారంభించాలని కోరారు. ప్రభుత్వం గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం పేరుతో ఇస్తున్న సేఫ్టీ కిట్లను వృత్తి చేస్తున్న ప్రతి గీత కార్మికునికి అందించి ప్రమాదాల నుంచి కాపాడాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో మాదకద్రవ్యాలను నిరోధించి, గ్రామాలలో డ్రగ్స్ కు గంజాయి లాంటి మత్తు పదార్థాలని అరికట్టి యువతను కాపాడాలని సంఘం ఆధ్వర్యంలో కోరడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ కలుగీత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు మాటూరి బాలరాజు గౌడ్, జిల్లా అధ్యక్షులు రాగీరుకృష్ణయ్య, బస్వాపురం కల్లు గీత సహకార సంఘం గ్రామ కార్యదర్శి మచ్చ భాస్కర్ పాల్గొన్నారు.

సోమయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీలోని 13వ వార్డుకు చెందిన బలుగుల సోమయ్య ఇటీవల మరణించారు. గురువారం సోమయ్య కుటుంబాన్ని బీఆర్ఎస్ మండల నాయకులు కందుకూరి బాబు,ఊడూరు శీను, కందుకూరి శంకర్, వనగండ్ల నరేష్, ఏకలవ్య, నాగరాజు, సోమయ్యనరేష్ సందర్శించారు. సోమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు.

పాఠశాలను కళాశాల నూతన భవనంలోకి మార్చాలి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండల పరిధిలోని నెమ్మికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతి గదులు శిథిలావస్థకు చేరడం వల్ల పాఠశాలను కళాశాల కోసం నిర్మించి నిరుపయోగంగా ఉన్న నూతన భవనంలోకి మార్చాలంటూ మండల విద్యా కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో హసీంకు గురువారం వినతి పత్రం అందజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతి గదులు కూలుటకు సిద్ధంగా ఉన్నాయని విద్యార్థులు ప్రాణ భయంతో విద్యకు దూరమవుతున్నారని వెంటనే కళాశాల కోసం అదనంగా నిర్మించిన భవనం నిర్మాణం పూర్తయి నాలుగేళ్లు గడుస్తున్న నిరుపయోగంగా ఉందని అందులోకి పాఠశాలను మార్చి విద్యార్థులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ లు నాగమ్మ, లక్ష్మమ్మ, పద్మ, లింగమ్మ, ఎంపీఎఫ్ ఇన్చార్జి లలిత, సైదమ్మ, అలివేలు , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు అవగాహన

నవతెలంగాణ-దామరచర్ల

దామరచర్ల లోని గిరిజన బాలికల గురుకుల కళాశాలలో జిల్లా మహిళా సాధికారత సాధికారత సంస్థ ఆధ్వర్యంలో గురువారం బేటి బచావో - భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలకు రుతుక్రమం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఎన్ చంద్రకళ మాట్లాడుతూ రుతుక్రమం సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాలు, వ్యక్తిగత పరిశుభ్రత ,రుతు క్రమ సమస్యలు ఎంచుకున్న లక్ష్యాలకు ఆటంకం కలిగించకుండా ఉండాలంటే, తగిన పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు . సమస్యలు ఎదురైనప్పుడు బాలికలు ధైర్యంగా ఎదుర్కొని ముందుకు నడవాలని కోరారు. లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని , భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గుడ్ యూనివర్స్ ఎన్జీవో తఋణూస బాలికల కు ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ నాయక్ , డాక్టర్ నసీమా బేగం ,కళాశాల ప్రిన్సిపాల్ స్వరూప , ఐసిడిఎస్ సూపర్వైజర్స్, అంగన్వాడీ టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డుభద్రత పై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-పెద్దవూర

ప్రయాణాల సమయంలో రోడ్డు భద్రతపై వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పెద్దవూర ఎస్ఐ వీరబాబు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా మండలంలోని స్థానిక జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు గురువారం విద్యార్థినీ, విద్యార్థులకు జాగృతి పోలీస్ కళా బృందం వారిచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ హెల్మెట్‌లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స లేకుండా వాహనం నడపడంవల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటాయని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు నిబంధనలను పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండలఎంఈఓ తరిరాము,జాగృతి పోలీస్ కళా బృందం, పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని బాబాసాహెబ్ గూడెం 7 వ వార్డులో నూతన ముత్యాలమ్మ దేవాలయంలో జరుగుతున్న విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు వార్డ్ కౌన్సిలర్ కొండ శ్రీను గౌడ్ ఆర్థిక సహకారం తో రూ.35 వేల విరాళం ను కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ జానయ్య గౌడ్ దేవాలయ ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భూపతి వెంకట్ నారాయణ గౌడ్, చల్లోజు శ్రీనివాస్, భూపతి శ్రీనివాస్ గౌడ్, వరకుప్పల రాములు, మట్టిపెల్లి కృష్ణయ్య, నరసింహ, భూపతి వీరయ్య గౌడ్, కడారి యాదయ్య , చౌగోని వీరస్వామి గౌడ్, తాడూరి శేఖర్ గంధం గిరి పాల్గొన్నారు.

హరితహారం చెట్లు నరికిన వారిపై కేసు నమోదు

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని వట్టిపల్లి గ్రామంలోని శ్రీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన భూమిలో ఉన్న హరితహారం చెట్లను ఇటీవల కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు క్రికెట్ పోటీల కోసం నరికి వేశారని గ్రామ పంచాయతీ కార్యదర్శి గోన వంశీకృష్ణ కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని.ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్టు,త్వరలోనే విచారణ చేపడతామని ఎస్సై ఎం.కృష్ణారెడ్డి తెలిపారు.

ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణంలోని 7 వార్డు బాబాసాహెబ్ గూడెంలో హిందూ భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన, బోనాల పండుగ మహోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. విఘ్నేశ్వర పూజ, యాగశాల పూజ ప్రవేశం, కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ట, గణపతి లక్ష్మీ, గణపతి హోమం, మూల మంత్ర హోమాల్లో పలువురు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులందరూ తమ ఇంటి నుండి నీళ్ల బిందెలు తెచ్చి అమ్మవారికి మహాస్నపనం సమర్పించారు. ఈనెల 21న విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

22న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా స్థాయి వర్క్ షాప్

నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా స్థాయి వర్క్ షాపు ఈ నెల 22న ఉదయం 10 గంటలకు నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవనంలో జరుగుతుందని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కత్తుల లింగస్వామి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వర్క్ షాప్ కు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య హాజరుకానున్నట్టు తెలిపారు. జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఉపాధి మెట్ల మండల అధ్యక్ష, కార్యదర్శులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

పంటచేలో దిష్టి బొమ్మలు



- పశుపక్షాదులు, అడవి జంతువులు బెదిరి పోతాయని ఏర్పాటు

నవతెలంగాణ-రామన్నపేట

ప్రస్తుత సమాజంలో నమ్మకాలు మూఢనమ్మకాలు జెట్ స్పీడ్‌లో పెరిగిపోతున్నాయి. అనుసరించడం, అనుకరించడం అలవాటు చేసుకున్నారు. ఆలోచించడం, పరిశోధించడం, అధ్యయనం చేయడం మర్చిపోయారు. పంట పొలాల మధ్యన దిష్టిబొమ్మను రైతులు ఏర్పాటు చేస్తారు. పంటచెల్లల్లో మనుషుల బట్టలు తొడిగి మనిషి ఆకారంలో దిష్టిబొమ్మను ఏర్పాటు చేయడం మూలంగా పక్షులు, పశువులు రైతు ఉన్నాడని భ్రమించి పంట చెల్లు తినకుండా దూరంగా వెళ్లిపోతాయి. రాత్రి వేళల్లో అడవి పందులు మనిషి నిలబడ్డాడని భయపడి దూరంగా పోతాయ న్నది వాస్తవం. కొత్తగా ఇంటి నిర్మాణం చేసి భవనాలపై మనిషిని పోలిన దిష్టిబొమ్మను కొందరు ఏర్పాటు చేస్తే మరికొందరు ఒక వింత ఆకారంలో ఉండే చిత్రపటాన్ని ఏర్పాటు చేస్తారు. దీంతో మనుషుల (నజర్ ఉండకుండా) దిష్టి తగలడం లాంటిది ఉండదని దిష్టిబొమ్మను ఏర్పాటు చేస్తారు ఇది నమ్మకం. దిష్టిబొమ్మను పెట్టకపోతే నిర్మాణం వేగంగా సాగదని, అన్ని అడ్డంకులు వస్తాయని కొందరి అనుమానం. ఏది ఏమైనప్పటికీ దిష్టిబొమ్మకు చాలా ప్రాధాన్యతనిస్తున్నారు.

'ప్రజా వ్యతిరేక బడ్జెట్'

నవతెలంగాణ-చండూరు

పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని, కార్పొరేట్ శక్తులకుఅనుకూలమైన బడ్జెట్ అని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. గురువారం చండూరు మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో(సిఐటియు, రైతు,కల్లుగీత కార్మిక సంఘం,చేతి వృత్తిదారుల సంఘం)కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర బడ్జెట్లోమోడీ ప్రభుత్వం ప్రజల మౌలిక అవసరాలకు కేటాయింపులు తగ్గించి,సంపన్నులకు రాయితీలు పెంచిందని, సామాన్య ప్రజలకు తీరని ద్రోహం చేసిందని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు మొగుదాల వెంకటేశం, చేతి వృత్తిదారుల సంఘం నాయకులు చిట్టి మల్ల లింగయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కత్తుల సైదులు, నల్లగంటి లింగస్వామి, గండూరు వెంకన్న, చినరాజు, కృష్ణయ్య, రమేష్, వెంకన్న, అన్నేపర్తి ఎల్లమ్మ, బక్కమ్మ, చంద్రమ్మ, అలివేలు, కలమ్మ, రేణుక, ముత్తమ్మరైతు సంఘం నాయకులుకొత్తపల్లి నరసింహ,వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన మల్లారెడ్డి

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని నమిల గ్రామానికి చెందిన రైతు సంఘ నాయకులు కల్లూరి మల్లారెడ్డి గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ మల్లారెడ్డికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, తుర్కపల్లి మాజీ ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింలు, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు పులి చంద్రమౌళి, ఉల్లి రమేష్, మాదోత్ లక్ష్మణ్, మోత్కుపల్లి నవీన్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుంటి కృష్ణ, బిళ్ళకుదురు రాజు, మహేందర్ గౌడ్, రాములు నాయక్ పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలోనే కాన్పులయ్యేలా చూడాలి

డీఎం అండ్ హెచ్ఓ మనోహర్

నవతెలంగాణ-రామన్నపేట

గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే డెలివరీ చేసుకునేలా వైద్య సిబ్బంది వారికి అవగాహన కల్పించాలని డీఎం అండ్ హెచ్ఓ మనోహర్ సూచించారు. గురువారం మండలంలోని మునిపంపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, మందుల స్టాక్ వివరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక సౌకర్యాలను కల్పించిందని గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలో కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం వైద్యులు, సిబ్బంది, ఆశాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కక్కిరేణి గ్రామంలోని సబ్ సెంటర్ ను పరిశీలించారు. ఎన్ క్యూ ఏ ఎస్ కి సబ్ సెంటర్ ను సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ అశ్విని కుమార్, వైద్య సిబ్బంది, ఉద్యోగులు, ఆశాలు ఉన్నారు.

ఇండియన్ ఒలంపిక్స్ లో సిల్వర్ మెడల్ సాధించిన సెయింట్ జోసెఫ్ విద్యార్థులు

నవతెలంగాణ-నాగర్జునసాగర్

నెట్ బాల్ జాతీయ క్రీడా పోటీలలో నాగార్జునసాగర్ సెయింట్ జోసెఫ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు సిల్వర్ మెడల్స్ సాధించారు .ఉత్తరాఖండ్ లో ఈనెల 3 వ తేదీ నుంచి 16వ తేదీ వరకు జరిగిన నెట్ బాల్ 38వ నేషనల్ గేమ్స్ (ఇండియన్ ఒలంపిక్స్) లో సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థులు జె సష్మవి రాజ్, ఎస్ కె రిజ్వానాలు తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్స్ సాధించారని నల్లగొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ కిరణ్ కుమార్ తెలిపారు, నేషనల్ గేమ్స్ ఇండియన్ ఒలంపిక్స్ లో మెడల్స్ సాధించిన విద్యార్థులను సెయింట్ జోసెఫ్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ లలిత ,సిస్టర్ మతీన ,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

శివాలయ బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని చల్లూరు గ్రామంలోని శ్రీశ్రీశ్రీ శివశంకర పార్వతి దేవాలయం 17వ వార్షికోత్సవం, శివరాత్రి ఉత్సవాలు, స్వామివారి కల్యాణోత్సవ పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. 25న సస్తివాచరంతో కార్యక్రమాలకు ప్రారంభమవుతాయని 26వ తేదీ శివరాత్రి రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు అన్నదానం, రాత్రి శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం, రథోత్సవ కార్యక్రమాలు ఉంటాయని భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. రాజా మాజీ సర్పంచి వంచ వీరారెడ్డి, ఆలయ అర్చక స్వాములు శంకు భద్రప్ప పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట పట్టణానికి మధిర గ్రామమైన బంటు గూడెంకి చెందిన పిట్టల సొమ్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబానికి జై శ్రీరాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గాండ్ల నర్సింగ రావు, చలమల్లపల్లి లక్ష్మణ్, చిగుళ్ల బీరయ్య,బెడిదె కృష్ణ,చింతం వేణు, దిడ్డి నరయ్య,బురుగు శేఖర్,సంగం మధు,కోయ మధు,గడ్డం కృష్ణ,కర్రె కనుకయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని నిర్నెముల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ వారం రోజుల క్రితం మృతి చెందిన నోముల స్వామి కుటుంబానికి జాంబవ మహాసేన రూ.13,100 ఆర్థిక సహాయం గురువారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జాంబవ మహాసేన నాయకులు మాట్లాడుతూ జాంబవ మహాసేన ఎల్లవేళలా నిరు పేదలకు అండగా ఉండి నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలుస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్‌గూడ ఆర్ఎస్ఐ నర్సయ్య, యాదగిరి, సుదర్శన్, రవీందర్, మల్లేష్, స్వామి, శివ, శ్రీరాములు, పతాప, లక్ష్మయ్య, రామచంద్రం, నరసింహ, లింగయ్య, విష్ణు, పర్వతాలు, నరసింహ, నరసింహ, లింగస్వామి, చిరంజీవి, రాములు, మురళి ఉన్నారు.

బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో శంకరుని గుట్టపై ఉన్న శ్రీఇంద్రపాల పార్వతి శంకరస్వామి వారి బ్రహోత్సవాల వాల్ పోస్టర్ ను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం తన కాంప కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా బ్రహ్మోత్సవాలను నిర్వహించాలని, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూస బాలమణి బాల నరసింహ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేష్, జోగు నరసింహ, సింగనబోయిన శ్రీహరి, మర్రి వెంకటేశం, మర్రి సత్తయ్య, సింగనబోయిన మధు, కోలుకులపల్లి యాదగిరి, భువనగిరి మహేష్, కొనుకులపల్లి సాయి, మరసాని నరసింహ తదితరులు ఉన్నారు.

పోషన్ ట్రాకర్‌పై అవగాహన ఉండాలి

అనుముల ప్రాజెక్టు శిశు సంక్షేమ అధికారి ఉదయ శ్రీ

నవతెలంగాణ -పెద్దవూర

అంగన్‌వాడీ టీచర్లు పోషన్ ట్రాకర్ ,ఎన్ హెచ్ టీ ఎస్ యాప్‌లపై అవగాహన కలిగి ఉండాలని అనుముల ప్రాజెక్టు ఐసీడీఎస్ శిశు సంక్షేమ అధికారి ఉదయ శ్రీ అన్నారు. గురువారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరం లో అంగన్వాడీ టీచర్ల కు ఎన్ హెచ్ టీఎస్, పోషన్ ట్రాకర్ వాటి ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. పోషకాహార లోపం సవాళ్లను పరిష్కరించడానికి సమగ్ర వ్యూహాన్ని రూపొందించడానికి , అంగన్‌వాడీ సేవల కింద అనుబంధ పోషకాహార కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో అనుముల ప్రాజెక్టు ఏసీడీపీఓ సువర్ణ,అంగన్వాడీ సూపర్ వైజర్లు వెంకాయమ్మ, గౌసియా బేగం, శశికళ,విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మేక్ ఇన్ ఇండియాకు టెస్లా తూట్లు..!

జర్మనీ నుంచి కార్ల దిగుమతి | భారత్‌లో విక్రయాలపైనే దృష్టి



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ అత్యంత ప్రతిష్టాత్మకంగా చెప్పుకొంటున్న మేక్ ఇన్ ఇండియా లక్ష్యానికి టెస్లా తూట్లు పెడుతోంది. ఆ కంపెనీ జపాన్‌లో తయారు చేసిన కార్లను రెడీమేడ్‌గా తెచ్చి భారత్‌లో విక్రయించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుందని రిపోర్టులు రావడమే ఇందుకు నిదర్శనం. ప్రపంచంలోని వివిధ దేశాల్లో కార్లు తయారు చేస్తున్న టెస్లా కంపెనీ ఇప్పట్లో భారత్‌లో ఫ్యాక్టరీని ఏర్పాటు చేసే ప్రతిపాదనను ఉపసంహరించుకుంటున్నట్లు సమాచారం. దిగుమతి చేసిన కార్లనే ఇక్కడ విక్రయించాలని భావిస్తోంది. జర్మనీ రాజధాని బెర్లిన్‌లోని తమ అతిపెద్ద గిగా ఫ్యాక్టరీలో తయారయిన కార్లను భారత్‌కు ఎగుమతి చేయాలని యోచన. భారత ప్రభుత్వ కొత్త ఈవీ పాలసీ ప్రకారం విద్యుత్ కార్ల దిగుమతికి సంబంధించి రూ.4,150 కోట్ల పెట్టుబడులకు హామీ ఇస్తే 15 శాతం సుంకం మాత్రమే విధించనుంది. దీంతో ప్రతీ ఏడాది 8,000 వాహనాలను దిగుమతి చేసుకోవడానికి వీలుంది. దేశీయంగా తయారీలో స్థానికంగా ముడిసరకు సమకూర్చుకోవాలన్న నిబంధన కూడా ఉంది. కాగా.. బెర్లిన్‌లో టెస్లా వై మోడళ్లు తయారవుతున్నాయి. వీటిని తొలుత భారత్‌కు ఎగుమతి చేయాలని యోచిస్తోంది. టెస్లా ప్లాంట్‌ను ఎలాగైన తాము దక్కించుకోవాలని గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పోటాపోటీగా ఉన్నాయి.

భారత్‌లో తయారీ ప్లాంట్ నెలకొల్పాలని టెస్లాకు ఓ దశలో యోచన ఉన్నప్పటికీ.. దానికి ట్రంప్ మోకాలడ్డు వేశారని నిపుణులు విశ్లేషిస్తున్నారు. భారత్‌లో టెస్లా ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రతిపాదనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తప్పుబట్టారు. ప్రపంచంలోని ప్రతీ దేశం తమను వాడుకోవాలని ప్రయత్నిస్తోందని ఎలన్‌మస్క్‌తో కలిసి పాల్గొన్న ఓ కార్యక్రమంలోనే ట్రంప్ వ్యాఖ్యానించారు. సుంకాలతో లబ్ధి పొందాలని చూస్తున్నాయని పేర్కొన్నారు. మస్క్ భారత్‌లో టెస్లా ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి సిద్ధం అవుతున్నారని.. ఇది ఆయనకు మంచిదే కావచ్చు కానీ.. అమెరికా పరంగా చూస్తే చాలా అన్యాయమేనని ట్రంప్ అనడం గమనార్హం. ఎలన్ మస్క్ ముందే ఈ వ్యాఖ్యలు చేయడంతో టెస్లా తయారీ యూనిట్‌ను భారత్‌లో నెలకొల్పడంపై నీలినీడలు కమ్ముకున్నాయని నిపుణులు భావిస్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబయి నగరాల్లో రెండు షోరూమ్‌లు ఏర్పాటు చేసేందుకు టెస్లా ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఇందుకోసం నియామకాల కోసం ప్రకటనలు కూడా జారీ చేసిన విషయం తెలిసిందే.

ఇక గూగుల్ పే బాదుడు
కార్డ్ చెల్లింపులపై 1 శాతం రుసుం..

న్యూఢిల్లీ : ప్రముఖ డిజిటల్ చెల్లింపుల వేదిక గూగుల్ పే తన వినియోగదారులకు షాక్ ఇచ్చింది. క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డులతో గూగుల్ పే నుంచి చేసే చెల్లింపులపై కన్వీనియన్స్ ఫీజు వసూలు చేయడం ప్రారంభించింది. విలువను బట్టి 0.5 నుంచి 1 శాతం వరకు చార్జి వసూలు చేయనుంది. దీంతో ముఖ్యంగా కరెంట్ బిల్లులు, గ్యాస్ బుకింగ్ చెల్లింపుల వినియోగదారులపై భారం పడనుంది. ఇతర ఫిన్‌టెక్ సంస్థలు పేటీయం, ఫోన్‌పే సంస్థలు ఇప్పటికే ఈ తరహా ఫీజును వసూలు చేస్తోన్నాయి. ఇప్పటి వరకు ఉచితంగా అందించిన గూగుల్ పే కూడా ఇకపై బాదుడును షురూ చేసింది. గూగుల్‌పేలో ఇటీవల క్రెడిట్ కార్డ్ ద్వారా విద్యుత్ బిల్లు చెల్లించిన ఓ వినియోగదారుడిపై రుసుం వసూలు చేసినట్టు జాతీయ మీడియాలో ఓ కథనం వచ్చింది. తాను చెల్లించిన కరెంట్ బిల్‌పై రూ.15 కన్వీనియన్స్ ఫీజు రూపంలో గూగుల్ పే వసూలు చేసినట్టు ఆ వ్యక్తి తెలిపారు. కాగా ఈ చార్జీలు అందరికీ వర్తిస్తాయా లేదా అనేది గూగుల్ పే స్పష్టం చేయాల్సి ఉంది. యూపీఐ లావాదేవీలకు మాత్రం ఈ చార్జీలు వర్తించవని తెలుస్తోంది. గతేడాది నుంచే మొబైల్ రీచార్జీలపై రూ.3 వసూలు చేస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 12 వేల కోట్ల యూపీఐ చెల్లింపులు నమోదయ్యాయి.



హాబిటాట్స్ ట్రస్ట్ గ్రాంట్ తన 8వ ఎడిషన్ కోసం దరఖాస్తులు

నవతెలంగాణ : భారతదేశ సహజ ఆవాసాలు, స్వదేశీ జాతులను రక్షించేందుకు కట్టుబడిన లాభాపేక్షలేని సంస్థ హాబిటాట్స్ ట్రస్ట్, ది హాబిటాట్స్ ట్రస్ట్ గ్రాంట్స్ తన 8వ ఎడిషన్‌ను ప్రారంభించామని ప్రకటించింది. ఈ ఎడిషన్ ముఖ్యాంశం ది హాబిటాట్స్ ట్రస్ట్ (THT) రీసెర్చ్ గ్రాంట్‌ను పరిచయం చేస్తుండగా, ఇది పర్యావరణ పరిరక్షణ, సామాజిక మరియు సాంకేతిక అంశాలపై ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనలను ప్రోత్సహించే లక్ష్యాన్ని కలిగి ఉంది. దరఖాస్తులు ఫిబ్రవరి 15 నుంచి మార్చి 17 వరకు పంపించుకునేందుకు అవకాశం ఉంటుంది. ఫైనల్స్‌కు చేరుకున్న వారి వివరాలను అక్టోబర్ 2025లో ప్రకటిస్తారు. ఆసక్తి ఉన్న వ్యక్తులు, సంస్థలు www.thehabitatstrust.orgలో దరఖాస్తు చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా పరిరక్షణ ప్రాజెక్టులకు మద్దతు ఇచ్చేందుకు, ఈ ఏడాది చరిత్రలో అతిపెద్ద ఫండింగ్ సైకిల్ రూ.3.5 కోట్లకు పైగా నిధులు కేటాయించారు. దరఖాస్తు సమర్పణ తేదీలు : ఫిబ్రవరి 15 నుంచి మార్చి 17, 2025 వరకు

కై ఇండియా నుంచి కాన్ ఫేస్ రేజర్

నవతెలంగాణ-హైదరాబాద్: వ్యక్తిగత వస్త్రధారణ ఉత్పత్తులలో సంస్థ కై ఇండియా కాన్ రేజర్ ను మహిళల కోసం అందుబాటులోకి తీసుకువచ్చినట్టు చెప్పారు. మృదువైన, మచ్చలేని మరియు ప్రకాశవంతమైన ముఖ చర్మాన్ని సాధించడానికి నొప్పిలేకుండా అప్రయత్నంగా పరిష్కారాన్ని అందించే ఒక విప్లవాత్మక సాధనం గా కై ఇండియా కెన్ రేజర్ నిలుస్తుంది అన్నారు. అసాధారణమైన అందాల సాధనాలను రూపొందించడంలో 116 సంవత్సరాల నైపుణ్యాన్ని కలిగి ఉన్న జపాన్ ప్రఖ్యాత కై బ్రాండ్ యొక్క భారతీయ అనుబంధ సంస్థగా, కై ఇండియా వ్యక్తిగత వస్త్రధారణ ప్రమాణాలను పెంచుతూనే ఉందన్నారు. కెన్ ఫేస్ రేజర్ వాడుకలో సౌలభ్యం కోసం రూపొందించబడిందనీ, చర్మం అంతటా అప్రయత్నంగా మెరుస్తూ, మృదువుగా, ప్రకాశవంతంగా మరియు అవాంఛిత జుట్టు నుండి విముక్తి కలిగిస్తుందని చెప్పారు.

టాబ్లెట్ ప్రీమియర్ లీగ్ 2025ను ప్రారంభించనున్న ఫ్లిప్‌కార్ట్

నవతెలంగాణ : భారతదేశంలోని ప్రముఖ ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్‌లలో ఒకటైన ఫ్లిప్‌కార్ట్ ఈ సంవత్సరం ఫ్లిప్‌కార్ట్ టాబ్లెట్ ప్రీమియర్ లీగ్ 2025 (టిపిఎల్ 2025) యొక్క మొదటి ఎడిషన్‌ను ఫిబ్రవరి 20వ తేదీ మధ్యాహ్నం నుండి ప్రారంభించనుంది. గత విజయాల ఆధారంగా, టిపిఎల్ 2025, సరసత మరియు లభ్యత పట్ల ఫ్లిప్‌కార్ట్ యొక్క నిబద్ధతను కొనసాగిస్తుంది, అదే సమయంలో ప్రయాణంలో వినోదం కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీరుస్తుంది. ఈ ఎడిషన్ అగ్రశ్రేణి టాబ్లెట్‌లపై పరిశ్రమ-ప్రముఖ డీల్‌లను అందిస్తుంది, దీని వలన వినియోగదారులు తమ బడ్జెట్‌ను పెంచకుండా వారి పరికరాలను అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు. "స్క్రీన్ బడా, సీన్ బడా" అనే నేపథ్యంతో, వినోదం, విద్య మరియు ఉత్పాదకత టాబ్లెట్ అమ్మకాలకు కీలకమైన డ్రైవర్లు అని టిపిఎల్ 2025 హైలైట్ చేస్తుంది, ఓటిటి మరియు స్పోర్ట్స్ స్ట్రీమింగ్ వినియోగాన్ని పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.

గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను నెలకొల్పిన SMFG ఇండియా క్రెడిట్



నవతెలంగాణ : భారతదేశంలోని 6 వేదికలలో 517 మంది అభ్యర్థులు పాల్గొనగా "అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠం (బహుళ వేదికలు)" కోసం SMFG ఇండియా క్రెడిట్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను సాధించడం ద్వారా చరిత్ర సృష్టించింది. కంపెనీ 7వ ఎడిషన్ పశు వికాస్ డే (PVD)లో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన అతిపెద్ద ఒకరోజు పశువుల సంరక్షణ శిబిరాలు ద్వారా ఈ మైలురాయిని సాధించారు. ఈ శిబిరాలు 16 రాష్ట్రాలలోని 500 ప్రదేశాలలో ఏకకాలంలో నిర్వహించబడ్డాయి, దీనిద్వారా దాదాపు 1,90,000 మంది లబ్ధిదారులు (1,50,000 పశువులు మరియు 40,000 పశువుల యజమానులు) ప్రయోజనం పొందారు.

లయన్స్‌గేట్ ప్లేలో తెలుగు క్రైమ్ డ్రామా 'దక్షిణ'

నవతెలంగాణ-హైదరాబాద్: న్యాయానికి కొత్త పేరు ఉంది- ఏసీపీ దక్షిణ! లయన్స్‌గేట్ ప్లే తన అత్యంత ఉత్కంఠభరితమైన సౌత్ డిజిటల్ క్రైమ్ యాక్షన్ చిత్రం 'దక్షిణ'ను ఫిబ్రవరి 21న విడుదల చేస్తోంది. కఠినంగా వ్యవహరించే ఏసీపీ దక్షిణగా సాయి ధన్షిక (కబాలి ఫేమ్) నటించింది. వైజాగ్‌ను భయపెడుతున్న క్రూరమైన సీరియల్ కిల్లర్‌ను విశ్రాంతి తీసుకోకుండా వెంబడించడం, దర్యాప్తులో నేరస్థుడిని మాత్రమే కాకుండా ఆమె స్వంత ప్రవృత్తులు మరియు నమ్మకాలకు అతీతంగా ఎలా వ్యవహరిస్తుందో ఈ చిత్రం చూపిస్తుంది. కల్ట్ కాన్సెప్ట్స్ బ్యానర్‌పై ఓషో తులసి రామ్ దర్శకత్వం వహించి, అశోక్ షిండే నిర్మించిన ఈ దక్షిణ సినిమా, హై-స్టేక్ యాక్షన్ మరియు ఎమోషనల్ డెప్త్‌ను మిళితం చేసి, ప్రేక్షకులను వారి సీట్ల అంచున ఉంచేలా చేస్తుందనడంలో సందేహం లేదు.

'లవ్డ్ బై డివోటీస్'ను ప్రారంభించిన మేక్ మైట్రిప్

నవతెలంగాణ-హైదరాబాద్: భారతదేశంలో ఆధ్మాత్మిక ప్రయాణం ఎంతో అభివృద్ధిని చూసింది, యాత్రా గమ్యస్థానాలు ఇప్పుడు మేక్ మైట్రిప్ వారి మొత్తం గదుల రాత్రి బుక్కింగ్స్ Q3 ఆర్థిక సంవత్సరం 25లో 10% భాగస్వామం కలిగి ఉన్నాయి. ప్లాట్ ఫాంలో ఆధ్యాత్మికమైన గమ్యస్థానాల కోసం శోధనలు 2022తో పోల్చినప్పుడు 2024లో 46% పెరిగాయి, ఇది విశ్రాంత ప్రయాణాని కంటే విలక్షణంగా ఉండే ఎంతో అర్థవంతమైన మరియు ఆధ్యాత్మికంగా సుసంపన్నమైన ప్రయాణాల కోసం ప్రయాణికులలో పెరుగుతున్న ప్రాధాన్యతను సూచిస్తోంది. విశ్వాసం మరియు సంప్రదాయం అనుసరించే ఈ యాత్రికులలో తరచుగా కుటుంబంలోని వృద్ధ కుటుంబ సభ్యులు అధిక శాతంగా గల కుటుంబాలుగా ఉంటున్నాయి. తమ అవసరాలకు తగిన విధంగా సదుపాయాలతో ఉన్న సరైన బసను కనుగొనడం వారికి ప్రాధాన్యతగా మారింది. బసను గుర్తించడం సులభతరం చేయడానికి, మేక్ మై ట్రిప్ 'లవ్డ్ బై డివోటీస్' ను పరిచయం చేసింది, దీనిలో 26 ప్రముఖ ఆధ్యాత్మిక గమ్యస్థానాలలో 450० హోటల్స్ మరియు హోమ్ స్టేస్ యొక్క కలక్షన్ ఉంది. ఆధ్మాత్మిక ప్రయాణాల ప్రణాళిక ఊహలను తొలగించి ప్రయాణికులు సౌకర్యం, సౌకర్యం మరియు పొందడానికి తమ నిర్దిష్టమైన అవసరాలను కేటాయించే బసలను కనుగొనేలా ఇది హామీ ఇస్తుంది.

హైదరాబాద్ PW విద్యాపీఠ్‌లో ఆనంద రామన్‌తో పాటు 25 మంది సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు

నవతెలంగాణ-హైదరాబాద్: హైదరాబాద్‌లోని PW విద్యాపీఠ్‌లో తన విద్యా వనరులను బలోపేతం చేసుకునే లక్ష్యంతో విద్యా వేదిక ఫిజిక్స్‌వాలా (PW), ఆనంద రామన్‌తో పాటు 25 మంది సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులను నియమించుకుంది. ఆనంద రామన్ (మాజీ-FIITJEE డైరెక్టర్) విద్యార్థులకు రసాయన శాస్త్రాన్ని బోధించడంలో 20 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగి ఉన్నారు. హైదరాబాదులో జరిగిన ఒక వేడుక కార్యక్రమంలో ప్రకటించబడిన ఈ విస్తరణ, PW యొక్క ఎదుగుదల మరియు విద్యావిషయక వ్యూహానికి అనువుగా ఉంటుంది. ప్రస్తుతం, ఇప్పటికే నగరంలో మాదాపూర్, హబ్సిగూడ మరియు కూకట్‌పల్లిలో PW యొక్క విద్యాపీఠ్ కేంద్రాలు నెలకొల్పబడి ఉన్నాయి.

4,625 కుటుంబాల సర్వే పూర్తి
ఈ నెల 28 వరకు గడువు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండో దఫా కుల గణనలో గురువారం వరకు 4,625 కుటుంబాల సర్వే పూర్తయిందని అధికారులు ప్రకటించారు. టోల్ ఫ్రీ నెంబర్ 040-2111111 ద్వారా 6,415, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో 4,227, వెబ్ సైట్ ద్వారా 398 కుటుంబాలు తమ పేర్లను నమోదు చేసుకున్నాయని తెలిపారు. ఇందులో ఇప్పటి వరకు 2,254 గృహాల ఎన్యుమరేషన్, 1,091 కుటంబాల డేటా ఎంట్రీ పూర్తయిందని తెలిపింది. గతేడాది నవంబర్ 6ననుంచి డిసెంబర్ 25 వరకు నిర్వహించిన కులగణన గణంకాలపై పలు అభ్యంతరాలు వ్యక్తం కావడంతో ఈ నెల16నుంచి 28 వరకు రీసర్వే నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. రెండో దఫా కులగణనకు ఇంకా ఎనిమిది రోజులు సమయం మిగిలి ఉంది.

ఇసుక తవ్వకాలు పెంచండి
భూగర్భ గనుల శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇసుక తవ్వకాలను పెంచి ప్రజల అవసరాలకు తగినంత అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని భూగర్భ, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.శ్రీధర్ అధికారులను ఆదేశించారు. గురువారం తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ ఎమ్‌డీతో కలిసి ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు ఇసుక రీచ్‌లు, స్టాక్ పాయింట్లను తనిఖీ చేశారు. మహదేవ్‌పూర్ మండలంలోని బొమ్మాపూర్, అన్నారం, పలుగుల, ఏలేశ్వరం, మద్దులపల్లి రీచ్‌లను సందర్శించి ఇసుక కాంట్రాక్టర్లు, స్థానిక గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఎక్కువ పరిమాణంలో ఇసుక తవ్వకాలు జరిపి, ప్రజల అవసరాలకు సరఫరాను పెంచాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన జయశంకర్ భూపాలపల్లితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇసుక కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి రెట్టింపు ఆదాయాన్ని పెంచడంతో పాటు, నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా అనుక్షణం పర్యవేక్షించాలని కలెక్టర్‌ను ఆదేశించారు.

గిరిజన జాతిని చైతన్యపర్చిన మహనీయుడు
సంత్‌సేవాలాల్ మహారాజ్

కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి
సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గిరిజన జాతిని చైతన్యపరిచేందుకు తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో భాగంగా భోగ్ బండారి హోమంలో ఆయన పాల్గొన్నారు. ఈ వేడుకలకు ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ కూడా హాజరయ్యారు. గిరిజన కళాకారుల ఆటపాటలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. 'బంజారా ధార్మిక వ్యాప్తి మహాసంఘ్' ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భోగ్ భండారో హోమంలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడటంలోనూ, విదేశీయుల దండయాత్రల నుంచి దేశాన్ని కాపాడటంలోనూ ఆదివాసీ గిరిజనుల పాత్ర కీలకమని చెప్పారు. ప్రకృతితో మమేకమై జీవిస్తూ.. ప్రకృతిని కాపాడేందుకు ఆదర్శవంత జీవితాన్ని అందించింది ఆదివాసులేనన్నారు. విదేశీ రాజుల దురాక్రమణలతో బంజారాలు చెల్లాచెదురై, వ్యసనాలకు గురైన సమయంలో సేవాలాల్ వారి కోసం పనిచేశారని కొనియాడారు. బంజారాల సాధికారత అవసరాన్ని, చదువు గొప్పతనాన్ని, ఐకమత్యంగా ఉండాల్సిన ఆవశ్యకతను బోధించిన విషయాన్ని గుర్తుచేశారు. ధర్మ బద్ధంగా నడుచుకోవడం, ఆధ్యాత్మిక జీవనశైలిని అనుసరించడం, ప్రకృతిని, సహజ వనరులను కాపాడుకోవాల్సిన అవసరాన్ని సేవాలాల్ మహారాజ్ ఆచరించి చూపించారన్నారు. కేంద్ర ప్రభుత్వం బంజారాలు, ఆదివాసీల అభివృద్ధికి కృషి చేస్తున్నదని చెప్పారు. మహారాష్ట్రలోని నాగపూర్, ముంబైలలో సేవాలాల్ కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. బంజారా బాషకు గుర్తింపు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో ఐకమత్యంతో ముందుకెళ్తూ.. ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవడంతోపాటుగా మతమార్పిడులకు బాధితులు కాకుండా చైతన్యవంతంగా ముందుకెళ్లాలని ఆకాంక్షించారు.

ఏసీబీకి చిక్కిన ఎస్సీ కార్పొరేషన్ మేనేజర్
రూ.1 లక్ష నగదు స్వాధీనం

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

భారీ మొత్తంలో లంచం తీసుకుంటూ తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల సహకార అభివృద్ధి సంస్థ మేనేజర్ బి. ఆనంద్‌కుమార్ గురువారం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఏసీబీ డీజీపీ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పై కార్పొరేషన్‌కు చెందిన పనులను పూర్తి చేసిన ఒక కాంట్రాక్టర్‌కు రూ.33 లక్షల బిల్లులను మంజూరు చేయటానికి గానూ మేనేజర్ ఆనంద్‌కుమార్ రూ.1.32 లక్షలను డిమాండ్ చేశారు. అయితే, ఇందులో రూ.1 లక్ష తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు కాపుకాసి ఆనంద్‌కుమార్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రూ.1 లక్ష లంచం సొమ్మును స్వాధీనపర్చుకొని, నిందితుడిని ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించారు.



అదానీ కంపెనీ పనులు తక్షణమే నిలిపివేయండి

పర్యావరణ అనుమతులు లేవు..నిర్మాణం అక్రమం
మీర్జాపూర్ థర్మల్ పవర్ ప్లాంటుపై ఎన్జీటీలో పిటిషన్
నిర్మాణ పనులపై ట్రిబ్యునల్ అసంతృప్తి
ఆరోపణలపై యూపీ సర్కారు స్పందనను కోరిన బెంచ్

న్యూఢిల్లీ : యూపీలో అదానీ కంపెనీకి షాక్ తగిలింది. మీర్జాపూర్ జిల్లాలో నిర్మిస్తున్న వివాదాస్పద థర్మల్ పవర్ ప్లాంట్ వద్ద జరుగుతున్న పనులను తక్షణమే నిలిపివేయాలంటూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్(ఎన్జీటీ)లో ఒక పిటిషన్ దాఖలైంది. 1600 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని అదానీ కంపెనీ ఇక్కడ చేపడుతున్నది. మీర్జాపూర్ థర్మల్ ఎనర్జీ (యూపీ) ప్రయివేటు లిమిటెడ్ అనేది అదానీ గ్రూపునకు అనుబంధంగా ఉంటుంది. తప్పనిసరైన పర్యావరణ అనుమతులు లేకుండానే ఇది సరిహద్దు గోడను నిర్మించిందనీ, భూమిని చదును చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్నది.

ఈ పిటిషన్‌పై జస్టిస్ ప్రకాశ్ శ్రీవాస్తవ, జ్యుడిషియల్ సభ్యులు సుధీర్ అగర్వాల్, ఎక్స్‌పర్ట్ మెంబర్ సెంథిల్ వెల్‌లతో కూడిన ముగ్గురు సభ్యుల ప్రిన్సిపల్ బెంచ్ విచారణ జరిపింది. అదానీ కంపెనీ చేపడుతున్న నిర్మాణంపై బెంచ్ అసంతృప్తిని వ్యక్తం చేసింది. నిర్మాణాన్ని ప్రారంభించటానికి పర్యావరణ అనుమతులున్నాయా అని అదానీ గ్రూపును శ్రీవాస్తవ ప్రశ్నించారు. అయితే, కంపెనీ తరఫున హాజరైన న్యాయవాది పర్యావరణ అనుమతులు లేవని సమాధానమిచ్చారు. సరైన అనుమతులు లేనపుడు ఈ పనులను ఎలా కొనసాగిస్తారని శ్రీవాస్తవ ప్రశ్నించారు.

ఈ పిటిషన్‌ను పర్యావరణవేత్త దేబాదిత్యో సిన్హా దాఖలు చేశారు. ఆయన తరఫున పరూల్ గుప్తా ఎన్జీటీ ముందు వాదనలు వినిపించారు. ప్రస్తుతం కొనసాగుతున్న నిర్మాణాన్ని ఆపాలనీ, ఈ నిర్మాణం కారణంగా అక్కడి సైట్, వైల్డ్‌లైఫ్ డ్యామేజ్ అవుతున్నదని పరూల్ గుప్తా ఎన్జీటీని కోరారు. అదానీ గ్రూపు చేపడుతున్న నిర్మాణం అక్రమమని ఆరోపించారు. వృక్షసంపదను, అటవిని నిర్మూలిస్తున్నారని వివరించారు.అయితే, అఫిడవిట్ దాఖలు చేయాలని మీర్జాపూర్ థర్మల్ ఎనర్జీకి ఎన్జీటీ ఇప్పటికే చివరి అవకాశం ఇచ్చింది. అయినప్పటికీ.. అదానీ గ్రూపు అఫిడవిట్‌ను దాఖలు చేయకపోవటం గమనార్హం. కాగా, ఈ ఆరోపణలపై వివరణ ఇవ్వాలని యూపీ ప్రభుత్వాన్ని ఎన్జీటీ ఆదేశించింది. ఈ కేసులో యూపీ కాలుష్య నియంత్రణ బోర్డు (యూపీపీసీబీ) భాగం కానందున.. అది సమర్పించిన నివేదికను ట్రిబ్యునల్ తిరస్కరించింది.

పోలీసు సామర్థ్యాన్ని పెంచే డ్యూటీ మీట్‌లు : రాష్ట్ర డీజీపీ జితేందర్

పతకాలు సాధించిన రాష్ట్ర పోలీసులకు అభినందన

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

పోలీసులలో నిమిడీకృతమైన సామర్థ్యాన్ని డ్యూటీ మీట్‌లు రాటుదేలుస్తాయని రాష్ట్ర డీజీపీ జితేందర్ అన్నారు. జార్ఖండ్‌లో ఇటీవల జరిగిన ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించిన రాష్ట్ర పోలీసు బృందాన్ని గురువారం డీజీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ డ్యూటీమీట్‌లో రాష్ట్ర పోలీసులు ఆరు బంగారు పతకాలను, నాలుగు వెండి పతకాలను, ఎనిమిది కాంస్య పతకాలను సాధించారని ఆయన అభినందించారు. పోలీసులు సాధారణంగా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో తలమునకలై ఉంటారనీ, ఈ నేపథ్యంలోనే తమలోని శక్తి సామర్థ్యాలను నిరూపించుకోవటానికి రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగే పోలీసు డ్యూటీ మీట్‌లు గీటురాయిగా నిలుస్తాయని జితేందర్ వివరించారు. ఫోరెన్సిక్ సైన్స్, యాంటీ సబొటేజ్ చెక్, బాంబు సెర్చింగ్ స్క్వాడ్ విభాగాలలో రాష్ట్ర పోలీసులకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ లభించినందుకు ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించి, సత్కరించారు. జార్ఖండ్‌లో జరిగిన ఆలిండియా పోలీసు డ్యూటీ మీట్‌కు రాష్ట్రం తరఫున సీఐడీ డీజీపీ షికా గోయెల్, రాష్ట్ర పోలీసు స్పోర్ట్స్ డీఐజీ రమేశ్‌లు నోడల్ అధికారులుగా వ్యవహరించారు.

ఏపీలో గంట గంటకూ మోత

విద్యుత్ చార్జీల బాదుడు
చిరువ్యాపారులకూ టైమ్ అఫ్ డే విధానం అమలు
గృహవినియోగదారులకు మాత్రమే మినహాయింపు : ఎపిఇఆర్‌సి అనుమతి

అమరావతి : విద్యుత్ సంస్కరణల అమలులో మరో కీలక అడుగు పడింది. ఛార్జీలు పెంచడం లేదంటూనే వినియోగదారుల జేబులు ఖాళీ చేసే మరో విన్యాసానికి రాష్ట్ర సర్కారు తెరతీసింది. అదే వినియోగదారుల 'పీక్ అవర్' అవసరాలపై ఛార్జీల కత్తి పెట్టడం! తప్పనిసరిగా విద్యుత్‌ను వినియోగించాల్సిన సమయాల్లో ఛార్జీల మోత మోగించడం! డిమాండ్‌ను బట్టి ఛార్జీలు విధించే ఈ విధానాన్ని రాష్ట్రంలో విస్తృతంగా అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) అనుమతి ఇచ్చింది. దీంతో ఇప్పటివరకు హెచ్‌టి వినియోగదారులకు మాత్రమే పరిమితమైన ఈ 'టైమ్ ఆఫ్ డే ' విధానం ఇక నుంచి చిరువ్యాపారులకు కూడా అమలు కానుంది. గృహ వినియోగదారులను మాత్రం ప్రస్తుతానికి ఈ విధానం నుంచి మినహాయించారు. విద్యుత్ రంగంలో సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకే కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహకాలను, రాయితీలను ఇస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతిపాదనల్లోనూ విద్యుత్ సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు అదనపు రుణాలతో పాటు పలు ఇతర రాయితీలనూ ప్రకటించింది. మరోవైపు విద్యుత్ సంస్కరణలకు తానే ఆద్యుడినని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదేపదే చెప్పుకుంటున్న సంగతి తెలిసిందే. సంస్కరణల బాటలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరుగులు తీస్తున్న నేపథ్యంలో ఈ 'టైమ్ ఆఫ్ డే' లేదా పీక్ అవర్' ఛార్జీల మోత విధానం గృహ వినియోగదారుల తలుపు తట్టడానికి ఎక్కువ సమయం పట్టదన్న అభిప్రాయం వినపడుతోంది.

ఏప్రిల్ ఒకటి నుండి అమలు

టైమ్ ఆఫ్‌డే విధానం ఏప్రిల్ ఒకటి నుంచి అమలులోకి రానుంది. ఈ మేరకు 2025-26 ఆర్థిక సంవత్సరం పీక్ అవర్ వినియోగంలో ఒక విధంగా, ఆఫ్ పీక్ అవర్‌లో మరోవిధంగా ఛార్జీలు వసూలు చేసుకోవడానికి వార్షిక ఆదాయ నివేదిక (ఎఆర్ఆర్) లో విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతిపాదించిన ఈ విధానానికి ఎపిఇఆర్‌సి అనుమతి ఇచ్చింది. దీనిప్రకారం స్వల్ప లోడ్(ఎల్‌టి) పారిశ్రామిక, వాణిజ్య వినియోగదారులకు కూడా ఈ పద్ధతిలో నూతన ఛార్జీలు అమలులోకి రానున్నాయి. దీని ప్రకారం ఉదయం ఆరు నుంచి 10 గంటల వరకు, సాయంత్రం ఆరు నుంచి పది గంటల వరకు పీక్ అవర్‌గా ఉంటుంది. ఉదయం పది నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు, రాత్రి 12 నుంచి ఉదయం ఆరు గంటల వరకు ఆఫ్‌పీక్ అవర్‌గా ఉంటుంది. మధ్యాహ్నం మూడు నుంచి ఆరు గంటల వరకు, రాత్రి పది నుంచి 12 గంటల వరకు సాధారణ అవర్‌గా పరిగణిస్తారు. ప్రస్తుతం ఎల్‌టి వినియోగదారుల నుంచి 50 యూనిట్లలోపు వినియోగించే వారికి యూనిట్‌కు రూ.5.40లు, 51-100 యూనిట్లలోపు రూ.7.65, 101-300లోపు రూ.9.05, 301-500 మధ్య యూనిట్‌కు రూ.9.60, ఆపైన వినియోగించే వారికి రూ.10.15ల చొప్పున డిస్కంలు వసూలు చేస్తున్నాయి.

'స్మార్ట్' తప్పనిసరి...!

'వినియోగదారులు ఏ సమయంలో ఎంత విద్యుత్ వినియోగించారని తెలుసుకోవాలంటే స్మార్ట్ ప్రిపెయిడ్ మీటర్లు తప్పనిసరి కానున్నాయి. రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులకు ఈ ప్రిపెయిడ్ మీటర్లు అమర్చే కాంట్రాక్ట్‌ను అదానీ కంపెనీ దక్కించుకున్న విషయం తెలిసిందే. ఆ సంస్థ రాష్ట్రంలో 59,21,344 మీటర్లను వినియోగదారులకు బిగించనుంది. ఇప్పటికే అధిక విద్యుత్ వినియోగించే పరిశ్రమలతో పాటు చిన్న వ్యాపారస్తులకు కూడా ప్రిపెయిడ్ మీటర్లను డిస్కంలు బిగిస్తోన్నాయి. అదానీ మీటర్ల కోసమే టైం ఆఫ్ డే టారీఫ్ విధానాన్ని విద్యుత్ సంస్థలు అమలు చేస్తున్నాయని విద్యుత్ నిపుణులు పేర్కొంటున్నారు. టిఒడి విధానం వల్ల వినియోగదారులపై అధిక భారాలు పడతాయని, ఈ విధానాన్ని అనుమతించొద్దని ఇఆర్‌సి నిర్వహించిన బహిరంగ సభలో సిపిఎంతో పాటు ప్రజాసంఘాలు, పరిశ్రమలు కూడా డిమాండ్ చేశాయి. 2025 ఏప్రిల్, మే, సెప్టెంబర్, అక్టోబర్, 2026 ఫిబ్రవరి మార్చి నెలలను హైగ్రిడ్ డిమాండ్‌గా పేర్కొంది. 2025 జూన్ నుంచి ఆగస్టు వరకు, నవంబర్ నుంచి జనవరి వరకు లోగ్రిడ్ డిమాండ్‌గా విభజించింది.

చార్జీల్లో ఎలాంటి మార్పులేదు : ఇఆర్‌సి చైర్మన్ ఠాగూర్ రామ్‌సింగ్



విద్యుత్ ఛార్జీలు పెంచబోవడం లేదని, గతంలో ఉన్న ఛార్జీలో ఎలాంటి మార్పు లేదని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటర్ కమిషన్(ఎపిఇఆర్‌సి) ఇన్‌చార్జి చైర్మన్ ఠాగూర్ రామ్ సింగ్ తెలిపారు. తిరుపతి ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో 2025-26 సంవత్సరానికి సంబంధించిన టారిఫ్‌ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఠాగూర్ మాట్లాడుతూ.. మూడు డిస్కములు (ఎస్‌పిడిసిఎల్, సిపిడిసిఎల్, ఇపిడిసిఎల్) ఏఆర్ఆర్ (మొత్తం రాబడి అవసరాలు) 58,868.52 కోట్ల రూపాయలు ప్రతిపాదనలు ఇచ్చారని, (ఇందులో ఎస్‌పిడిసిఎల్ 22,830.44, సిపిడిసిఎల్ 12999.74, ఇపిడిసిఎల్ 23,038.34 కోట్లు). ఎపిఇఆర్‌సి 57,54.17 కోట్ల రూపాయలకు ఆమోదించిందని, రూ.1324.35 కోట్లు తిరస్కరించిందన్నారు. డిస్కంల ఆదాయ వ్యయాల మధ్య వ్యత్యాశంగా ఉన్న 12,632.40 కోట్ల రూపాయలను భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జెన్కోల ద్వారా దిగుమతి చేసుకున్న బొగ్గులు సేకరించేందుకు ఆర్ఎస్ఆర్ (రైల్ సి రైల్) మోడ్ ద్వారా బొగ్గును రవాణా చేసేందుకు అనుమతించామన్నారు. కొత్త ఇంటి నిర్మాణం చేసుకునే వినియోగదారులకు డొమెస్టిక్ టారిఫ్ అమలు చేస్తామన్నారు. డెవలప్‌మెంట్ ఛార్జీలో 50 శాతం మాత్రమే చెల్లించి గృహ వినియోగదారులు అదనపు లోడు తీసుకునే క్రమబద్ధీకరణ పథకాన్ని ప్రవేశపెట్టామని చెప్పారు. మార్చి ఒకటి నుంచి జూన్ 30వ తేదీ వరకు ఇది అమల్లో ఉంటుందన్నారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు వెంకటరమణారెడ్డి, డిస్కంల సిఎండిలు ఐ పృథ్వీతేజ్, ఎకెవి భాస్కర్, కె సంతోష్‌రావు తదితరులు పాల్గొన్నారు.